# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 236 | శుక్రవారం 22 -08 -2025 | పేజీలు : 12 | వెల-3




# ఏపీ సముద్ర తీరానికి మహర్దశ..

## రూ.9,000 కోట్ల పెట్టుబడితో కీలక ఒప్పందం

- ఆంధ్రప్రదేశ్‌లో పోర్టుల అభివృద్ధికి కీలక ఒప్పందం
- ఏపీ మారిటైమ్ బోర్డ్, ఏపీఎం టెర్మినల్స్ మధ్య ఎంవోయూ
- రాష్ట్రంలోకి రూ.9,000 కోట్ల భారీ పెట్టుబడి
- దాదాపు 10,000 మందికి కొత్తగా ఉద్యోగ అవకాశాలు
- ప్రపంచస్థాయి ప్రమాణాలతో టెర్మినళ్ల నిర్మాణం, ఆధునికీకరణ
- ఏపీని మారిటైమ్ గేట్‌వేగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌ను తూర్పు తీరానికి ప్రధాన సముద్ర వాణిజ్య ముఖద్వారంగా (మారిటైమ్ గేట్‌వే), లాజిస్టిక్స్ కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత ఏ.పీ. మోలర్-మాయర్స్క్ గ్రూప్‌లో భాగమైన ఏపీఎం టెర్మినల్స్ (ఏపీఎంటీ) సంస్థతో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డ్ (ఏపీఎంబీ) ఒక కీలక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పోర్టులు, టెర్మినళ్ల అభివ ృద్ధి, ఆధునికీకరణ వేగవంతం కానుందని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ భాగస్వామ్యంలో భాగంగా రాష్ట్రంలో రూ.9,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు 'ఏపీఎం టెర్మినల్స్' అంగీకరించిందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని పోర్టులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికీకరించడంతో పాటు, ప్రపంచస్థాయి టెర్మినళ్లను నిర్మించనున్నట్టు వివరించారు. పారిశ్రామిక ప్రగతికి, సామాజిక-ఆర్థిక అభివ ృద్ధికి మధ్య సమతుల్యత సాధించడం

-మిగతా2లో



## నవంబరులో భాగస్వామ్య సదస్సు

### 14, 15 తేదీల్లో ఏయూలో నిర్వహణకు నిర్ణయం

పారిశ్రామిక భాగస్వామ్య సదస్సును నవంబరు 14, 15 తేదీల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ)లో నిర్వహించాలని మంత్రివర్గ ఉపసంఘం నిర?యించింది. భాగస్వామ్య సదస్సుపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు మంత్రులు పి. నారాయణ, టీజీ భరత్, కందుల లక్ష్మీ దుర్గేశ్, కొల్లు రవీంద్ర తదితరులు మంగళగిరి ఏపీఐఐసీ కార్యాలయంలో గురువారం రెండోసారి సమావేశమయ్యారు. వ్యక్తిగత కారణాలతో మంత్రులు లోకేశ్, గొట్టిపాటి రవికుమార్ హాజరు కాలేదు. కానొడేరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న

ఈ సదస్సులో భాగంగా అంతర్జాతీయ, జాతీయ స్థాయుల్లో రోడ్ షోలు చేపట్టాలని నిర?యించారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో వచ్చేనెల రెండోవారంలో ఢిల్లీలో సన్నాహక సదస్సును నిర్వహించాలని తీర్మానించారు.

-మిగతా2లో




## అర్హులైన వారి పింఛన్ రద్దు కాదు

- దివ్యాంగులెవరూ ఆందోళన చెందవద్దు
- పింఛన్లపై సమీక్షలో చంద్రబాబు భరోసా
- గత ప్రభుత్వంలో అడ్డదారిలో సర్టిఫికెట్లు
- వాటితో అనర్హులకు పింఛన్లు
- ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు

2లో



## కొత్త ముహూర్తం!

- వచ్చే నెలలో పక్కా ఇళ్లు ఇస్తారట..
- ఇప్పటికే పదేపదే మారిన తేదీలెన్నో..
- సొంతింటి కోసం పేదల ఆరాటం
- జగన్ కాలనీల్లో అన్నీ కష్టాలే
- వీటిని అధిగమించేలా సరికొత్త నిర్ణయం
- 30 వేల ఇళ్లల్లో ప్రవేశాలకు అనుకూలత

2లో

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది. ఈ మధ్యకాలంలో టిడ్కో ఇళ్లు పేదల పరం చేస్తామని కొన్నాళ్లు.. పక్కా గ ృహాల్లో పేదలకు గ ృహా ప్రవేశాలు చేస్తామని ఇంకోసారి పేదలను ఊరిస్తూ వచ్చారు. ఇదిగో మళ్లీ ఇంకో ముహూర్తం వచ్చే నెలలో మీరంతా సొంతింట్లో చేరేలా.. మంత్రుల ప్రకటన. ఊరించి.. ఊరించి ఏళ్లు గడిచిపోయాయి. ఈసారికైనా ముహుర్తం సాకారమవుతుందా ? జగన్ జమానాలో కొత్త ఇళ్లు సంగేతేమో గానీ టిడ్కో ఇళ్లను పాడుబెట్టారు. అప్ప ట్లో జగనన్న కాలనీలను గొప్పగా నిర్మిస్తామని చెప్పి.. వేలల్లో ఇళ్ల నిర్మాణం సాగుతుందని గప్పాలు కొట్టి మరీ చెప్పారు. ఇంత చేస్తే ఒకటో, అరో తప్ప అన్ని కాలనీ ల్లోను



## ఎన్నిసార్లు చెప్పినా వినరేం

- గాడితప్పుతున్న ఎమ్మెల్యేలపై సీఎం సీరియస్
- పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవు!
- ఆ తర్వాత బాధపడి ప్రయోజనం ఉండదు
- వారిని కంట్రోల్ చేసే బాధ్యత పూర్తిగా మీదే
- మీ పరిధిలోని ఎమ్మెల్యేలను హెచ్చరించండి
- ఇన్‌చార్జి మంత్రులకు చంద్రబాబు ఆదేశం
- చెడు వ్యాపించినంత వేగంగా మంచి జనంలోకి వెళ్లదు
- మనం చేసిన మంచిపై చర్చ జరగాలి
- కానీ ఎమ్మెల్యేల వివాదాలపై జరుగుతోంది
- ఇది మంచి పరిణామం కాదు
- రాష్ట్రంలో క్రిమినల్ మాఫియా..
- ప్రభుత్వంపై బురదజల్లడమే వారి పని
- ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచండి: సీఎం

2లో

'ఎమ్మెల్యేలు గాడి తప్పుతున్నారు. విమర్శలు.. వివాదాలకు తావులేకుండా పనిచేయాలని ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారు. కొంత మంది ఎమ్మెల్యేల వ్యవహారశైలి కారణంగా ప్రభుత్వం చేస్తున్న మంచి జనంలోకి వెళ్లడం లేదు. చెడు వ్యాపించినంత వేగంగా మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లలేం. పదే పదే తప్పులు పునరావ ృతమైతే కఠిన చర్యలు తప్పవు. ఆ తర్వాత బాధపడి ప్రయోజనం ఉండదు. ఈ విషయాన్ని ఇన్‌చార్జి మంత్రులు మీ పరిధిలోని ఎమ్మెల్యేలకు చెప్పాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. గురువారం మంత్రివర్గ సమావేశం సందరరేగా కొందరు ఎమ్మెల్యేల వ్యవహార శైలిని ఆయన ప్రస్తావించి అసహనం వ్యక్తం చేశారు.

## ముగిసిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు.

- వాడీవేడి చర్చలు, నిరసనల మధ్య ముగిసిన పార్లమెంటు సమావేశాలు
- 120 గంటలు జరగాల్సిన సభ కేవలం 37 గంటలు మాత్రమే జరిగిన సమావేశాలు
- అనేక బిల్లులకు ఆమోదం

2లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికో ప్రకటించిన బొత్స సత్యనారాయణ

- ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి వైసీపీ మద్దతు
- ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌కే ఓటు వేస్తామని బొత్స వెల్లడి
- కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఏర్పడిన పార్టీ

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో అధికార ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాక ృష?న్‌కు మద్దతు ఇవ్వాలని తమ పార్టీ నిర?యించినట్టు వైసీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

-మిగతా2లో



# కొత్త ముహూర్తం!

అప్పట్లో నిర్మాణాలు పూర్తికాలేదు. గత ఎన్నికలకు ముందు ఈ పక్కా ఇళ్లన్నీ మీ సొంతం గ ృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండంటూ నాటి వైసీపీ కేడర్ హడావుడి చేసింది. జగనన్న కాలనీల్లో నిర్మించిన ఇళ్లలో అనేకం మౌలిక సదుపాయాలకు, గ ృహ ప్రవేశాలకు నోచుకోలేదు. అనంతరం అధికార పగ్గాలు చేపట్టిన తెలుగుదేశం ప్రభు త్వం సాధ్యమైనంత మేర అప్పటికే నిర్మాణం పూర్తయిన పక్కా ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు సమాయత్త మైంది. వీలైతే టిడ్కో ఇళ్లల్లో గ ృహ ప్రవేశాలకు సంసిద్ధ మైంది. అనుకోని అవాంతరాలు తలెత్తడంతో గ ృహ ప్రవేశ్ల ముహూర్తం పదేపదే వాయిదా పడుతూ వచ్చింది. జగనన్న కాలనీలను ఎన్టీఆర్ కాలనీలుగా మార్చేశారు. ఇదే దశలో పీఎంఈవై పట్టణ, గ్రామీణ స్కీముల్లో భాగంగా పూర్తయిన ఇళ్లను గ ృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని భావించారు.

**ఒకటా, రెండా.. లక్ష ఇళ్లు** జగన్ హయాంలో జిల్లావ్యాప్తంగా కేంద్రం సమ కూర్చిన పీఎంఈవై గ ృహాలతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అదనంగా లబ్ధిదారులకు లక్ష ఇళ్లు అందించా లని లక్ష్యంగా తీసుకున్నారు. ప్రతీ నియోజకవర్గంలోను నిర్మించిన కాలనీల్లో అనేక ఇళ్లు సిద్ధమయ్యాయి. చివరి దశకు వచ్చి నిలిచిన ఇళ్లను తెలుగుదేశం ప్రభుత్వం అ?ధికారంలోకి వచ్చాక సంపూర్తి చేశారు. ఇలా పూర్త యిన 30 వేల ఇళ్లకు పైగా చాలా కాలంగా గ ృహ ప్రవేశాలకు ఎదురుచూస్తూనే ఉన్నాయి. జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి హడావుడిగా ఎవరైతే లబ్ధిదారులు ఉన్నారో, వారంతా మహిళా గ్రూపులకు చెందిన వారైతే రూ.30 వేలు డీడీల రూపంలో చెల్లిస్తే పక్కా ఇళ్ల నిర్మాణానికి ఓకే చేస్తామని పరుగులు పెట్టించారు. గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న వారంతా రెండేళ్ల క్రితమే రూ.30 వేలు చెల్లించినా ఇప్పటి వరకు వారు ఆశించినట్లు నిర్మాణాలైతే సాగ లేదు. తాము కట్టిన సొమ్ములనైనా వెనక్కి ఇవ్వాలని పదే పదే డిమాండ్ చేస్తూ వస్తున్నారు. అదీ తీరలేదు. ప్రస్తుతం ఉన్న కాలనీల్లోనే అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి.

**మరోసారి ముహూర్తం** ఏళ్ల తరబడి పేదల సొంతింటి కల నిజం చేసేందుకు పదే, పదే ప్రయత్నిస్తూనే ఉన్నారు. తాజాగా ప్రభుత్వం వచ్చే నెలలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇళ్లన్నింటిని పేదలపరంగా చేయడమే కాకుండా, వారంతా గ ృహ ప్రవేశాలకు అనుగుణంగా అన్ని సిద్ధం చే స్తామని కీలక ప్రకటన చేసింది. మంత్రులు కొలుసు పార్థసార?ధి, నారా యణ ప్రభుత్వ నిర?యాలను ప్రకటిస్తూనే సాధ్యమైనంత మేర వచ్చే నెలలో ఈ ప్రక్రియ కొనసాగేలా చూస్తామని ప్రకటించి పేదల్లో మళ్లీ ఆశలు రేపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే ఎన్టీఆర్ కాలనీల్లో 30 వేలకుపైగా ఇళ్లు గ ృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయి.

ప్రభుత్వం ప్రకటించిన విధంగా కనీసం శ్రావణ మాసం తర్వాత అయినా గ ృహ ప్రవేశాలు జరిగితే అదే పది వేలని పేదలు కొంత మేర సంబరపడుతున్నారు. ఇంకోవైపు టిడ్కో ఇళ్ల విషయంలో వీలైతే వచ్చే జనవరిలో సంక్రాంతికి ముందుగా గ ృహ ప్రవేశాలు జరిగేలా చూడాలని ప్రా?థమికంగా నిర?యానికి వచ్చారు. నూజివీడు, జంగారెడ్డిగూడెం పరిధిలో టిడ్కో ఇళ్లు నిర్మాణం అసంపూర్తిగానే నిలిచాయి. ఏలూరులో 2,200 ఇళ్లకుపైగా నివాసానికి అనువుగా ఐదేళ్ల క్రితమే సిద్ధమయ్యాయి. ఇవన్నీ సాంకేతిక ఆటంకాలు.. అధిగమించిన తర్వాత గ ృహ ప్రవేశాలకు అనువుగా కీలక ప్రకటన చేస్తారని భావిస్తున్నారు.

# ఎన్నిసార్లు చెప్పినా వినరేం

మనం ఎప్పుడు తప్పటడుగు వేస్తామా అని ప్రతిపక్షం ఎదురుచూస్తుంటుందని.. వారికి ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. వైసీపీ ఇటీవల చేస్తున్న దుష్ప్రచారాలను ప్రస్తావిస్తూ.. 'రాష్ట్రంలో క్రిమినల్ మాఫియా తయారైంది. మనం మంచి చేసినా చెడుగా జనంలోకి తీసుకెళ్లడం వారి ప్రత్యేకత. ప్రభుత్వం చేసిన ఏ కార్యక్రమంపైనైనా బురదజల్లడమే ఆ మాఫియా పని. ఈ విషయంలో మనం అప్రమత్తంగా లేకుంటే చాలా నష్టపోతాం' అని మంత్రివర్గ సహచరులను హెచ్చరించారు. మనం చేసిన మంచిపై చర్చ జరగాల్సి ఉండగా.. ఎమ్మెల్యేల వివాదాలపై జరుగుతోందని.. ఇది మంచి పరిణామం కాదని స్పష్టంచేశారు.

**ఫైళ్ల క్లియరెన్స్‌పై శ్రద్ధపెట్టండి** క్యాబినెట్ భేటీలో ఫైళ్ల క్లియరెన్స్‌పై సీఎం మంత్రులతో చర్చించారు. ఒక ఫైలు క్లియర్ చేయడానికి తాను సగటున మూడ్రోజులు తీసుకుంటున్నానని తెలిపారు. 'ఒకరోజు 10 ఫైళ్లు క్లియర్ చేయొచ్చు.. ఇంకోరోజు రెండు ఫైళ్లు మాత్రమే చేయొచ్చు. సగటు తీసుకుని ఫైళ్ల క్లియరెన్స్ ఎంత వేగంగా చేస్తున్నారో పరిగణనలోకి తీసుకున్నాం' అని వివరించారు. పౌరసరఫరాల శాఖలో ఒక్కో ఫైలు క్లియర్ కావడానికి సగటున 33 రోజుల సమయం పడుతోందని సీఎం ప్రస్తావించగా.. తానీ విషయంలో వేగంగానే ఉన్నానని.. లెక్కల్లో ఎక్కడో తేడా ఉందని ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చెక్ చేద్దామని సీఎం అన్నారు. ఆర్థిక, రవాణాశాఖల్లో సగటున ఫైళ్ల క్లియరెన్స్‌కు సగటున 15 రోజులు పడుతోందని చెప్పారు. కార్యదర్శుల్లో బుడితి రాజశేఖర్ అత్యంత వేగంగా సగటున 18 గంటలకో ఫైలు క్లియర్ చేస్తున్నారని సీఎం తెలిపారు. సంబంధిత సెక్రటరీలతో పోల్చి చూసుకోవాలని, వేగం పెంచాలని మంత్రులకు సూచించారు.

**వాట్సాప్ గవర్నెన్స్‌పై పవన్ ఆసక్తి** ఆర్టీజీఎస్ పనితీరును వివరిస్తూ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా.. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌కు స్పందన ఎలా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చాలా బాగుందని మంత్రి లోకేశ్, భాస్కర్ సమాధానమిచ్చారు.

**సీఎంను మళ్లీ కలిసిన అనంత ఎమ్మెల్యే** సీఎం చంద్రబాబును అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మరోసారి కలిశారు. బుధవారం రాత్రి సీఎంను కలిసిన ఆయన.. గురువారం మళ్లీ సమావేశమయ్యారు. జూనియర్ ఎన్టీఆర్‌పై తాను చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చారు. నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ కూడా సీఎంను కలిశారు.

**రేపు మంత్రులు,ఎమ్మెల్యేలతో సీఎం భేటీ**

**టీడీపీ సంస్థాగత కమిటీలపై కసరత్తు**

టీడీపీ సంస్థాగత నిర్మాణంపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు ద ృష్టి సారించారు. శనివారం (23న) ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీకి చెందిన మత్రులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, కొంత మంది ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేశారు. సంస్థాగత ఎన్నికలపై ఈ సందరరేగా చర్చిస్తారు. అసెంబ్లీ, పార్లమెంటరీ కమిటీల నియామకం ఎంత వరకు వచ్చిందన్న అంశాలతోపాటు రాష్ట్ర కమిటీ ఏర్పాటుపైనా చర్చించనున్నారు. ఈ సమావేశంలోనే స్త్రీశక్తి పథకం విజయవంతంపై జిల్లాల్లో ఏర్పాటు చేయనున్న సమావేశాలపైనా చర్చిస్తారు. సెప్టెంబరు 3న అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభపై కూడా చర్చించనున్నారు. వాస్తవానికి ఈ సభను ఈ నెల 25న నిర్వహించాలని భావించారు.

# ముగిసిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు...

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వాడీవేడి వాగ్వాదాలు, అనూహ్య పరిణామాల మధ్య గురువారంతో ముగిశాయి. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్ ఆకస్మిక రాజీనామా, 'ఆపరేషన్ సిందూర్' పై ప్రధాని నరేంద్ర మోదీ-కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మధ్య తీవ్ర వాగ్వాదం వంటి కీలక పరిణామాలతో సభ దద్దరిల్లింది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)'కు వ్యతిరేకంగా విపక్షాల ఆందోళనలతో సమావేశాలు చివరి వరకు గందరగోళంగానే సాగాయి.

**ఈ సమావేశాల్లో చోటుచేసుకున్న ముఖ్యమైన పరిణామాలు ఇవి** 1. ఉపరాష్ట్రపతి రాజీనామా: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. ఇంకా రెండేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే ఆరోగ్య కారణాలను చూపుతూ ఆయన ఈ నిర?యం తీసుకున్నారు. ఈ ఆకస్మిక పరిణామం జాతీయ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది.

2. మోదీ-రాహుల్ మధ్య మాటల యుద్ధం: 'ఆపరేషన్ సిందూర్' అంశంపై లోక్‌సభలో ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌ను గుడ్డిగా నమ్ముతోందని మోదీ విమర్శించగా, ప్రభుత్వం భారత పైలట్ల సామర్థ్యాన్ని తక్కువ చేసిందని, కేవలం మోదీ ప్రతిష'ను కాపాడేందుకే ఈ అపరేషన్ జరిగిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. 3. ఎస్ఐఆర్ పై విపక్షాల ఆందోళన: బీహార్ ఎన్నికల ముందు చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి పార్లమెంటు లోపల, బయట పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టింది. 'ఓట్ల దొంగతనాన్ని ఆపండి' (స్టాప్ వోట్ చోరీ) అంటూ బ్యానర్లు ప్రదర్శిస్తూ ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేసింది. 4. కీలక బిల్లులకు ఆమోదం: ఈ సమావేశాల్లో రాజ్యసభ 'ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ బిల్లు 2025'కి ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ఆన్‌లైన్‌లో డబ్బుతో ఆడే ఆటలను, వాటి ప్రకటనలను నిషేధిస్తుంది. మరోవైపు, తీవ్రమైన నేరారోపణలపై 30 రోజులు నిర్బంధంలో ఉన్న ప్రధానులు, ముఖ్యమంత్రులు, మంత్రులు రాజీనామా చేయాలని నిర్దేశిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఓ కీలక బిల్లును ప్రవేశపెట్టారు. 5. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాది పోరు: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారిగా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ, ఇండియా కూటములు రెండూ దక్షిణాది రాష్ట్రాల అభ్యర్థులనే బరిలోకి దింపాయి. ఎన్డీఏ తరఫున తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష?న్, ఇండియా కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పోటీలో నిలిచారు. 6. ఆరోపణలపై త్రిసభ్య కమిటీ: జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన 'క్యాష్-ఎట్-హోమ్' ఆరోపణలపై విచారణకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఒక త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో సుప్రీంకోర్టు జడ్జి అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవ, సీనియర్ అడ్వొకేట్ పీవీ ఆచార్య సభ్యులుగా ఉన్నారు. 7. సభా పనితీరుపై స్పీకర్ అసహనం: విపక్షాలు ప్రణాళిక ప్రకారమే సభా కార్యకలాపాలకు అడ్డంకులు సృష్టించాయని స్పీకర్ ఓం బిర్లా విమర్శించారు. మొత్తం 120 గంటలు జరగాల్సిన సభ కేవలం 37 గంటలు మాత్రమే పనిచేసిందని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశాల్లో లోక్‌సభ 12, రాజ్యసభ 14 బిల్లులను ఆమోదించాయి.

# కోరలు చాస్తున్నాయ్

**ఏడు నెలల వ్యవధిలో 214 కేసులు**

**210 మంది చికిత్స.. నలుగురు మరణం**

**గత ఏడాదితో పోలిస్తే పెరిగిన రోగులు**

**వర్షాల చల్లదనానికి బయటకు వస్తున్న సర్పాలు**

**వరదల్లో కొట్టుకొచ్చి పొలాలు, ఇళ్లల్లోకి ప్రవేశం**

**రైతులు జాగ్రత్తగా ఉండాలని వైద్యుల సూచన**

**ఇంటి ఆవరణలో పరిశుభ్రత ముఖ్యమని హితవు**

జిల్లాలో పాముకాట్ల సంఖ్య పెరుగుతోంది. ఇటీవల కొత్త ప్రభుత్వాసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్యే ఇందుకు నిదర్శనం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 214 మంది పాముకాటుకు గురయ్యారు. ఏడు నెలల్లో నలుగురు మరణించారు. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంఖ్య అధికమే. 2023లో పాముకాటుకు 582 మంది గురికాగా, 477 మంది ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందారు. వీరిలో నలుగురు చనిపోయారు. 2024లో 444 మంది పాముకాటుకు గురికాగా, 399 మంది ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆరుగురు మరణించారు. ఈ ఏడాది ఏడు నెలలకు 214 మంది పాముకాటుకు గురికాగా, 210 మంది ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. నలుగురు మరణించారు.

**చల్లదనానికి బయటకొస్తున్న సర్పాలు** వర్షాలు పడుతుండటం, చల్లటి వాతావరణం, ముమ్మర వ్యవసాయ పనుల నేపథ్యంలో పాములు బయటకు వస్తున్నాయి. నివాస ప్రాంతాల్లోకి వరద నీరు ప్రవేశించడం వల్ల కూడా కొన్ని ప్రాంతాల్లో పాములు సంచరిస్తున్నాయి. ముఖ్యంగా పల్లె ప్రాంతాల్లో రైతులు, కూలీలు పాముకాటుతో మ ృతి చెందుతున్నారు. అలాగే, ఇళ్ల పరిసరాల్లో కలుపుమొక్కలు, గడ్డి ఏపుగా పెరగడం కూడా పాములకు నిలయంగా మారుతోంది.

**పాముకాటు వల్ల కలిగే లక్షణాలివీ..** విషం ఉన్న పాము కాటువేస్తే ఒకటి లేదా రెండు గాట్లు కనిపిస్తాయి. విషం లేని పాము కాటువేస్తే రెండు కంటే ఎక్కువ గాట్లు ఉంటాయి. తాచుపాము, కట్లపాము వంటి విషపాములు కాటువేస్తే కొంత సమయం తర్వాత చేతులు, కాళ్ల కదలికలు ఆగిపోతాయి. కండరాల నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. సమయానికి వైద్యం అందకపోతే నరాలపై ప్రభావం చూపి వ్యక్తి మరణిస్తాడు. రక్తపింజర కాటువేస్తే శరీరం లోపల అవయవాల్లో రక్తస్రావం కావడంతో పాటు చెవులు, ముక్కు నుంచి రక్తం కారుతుంది. రక్తపింజర కాటు వేసిన ప్రదేశంలో వాపు, బొబ్బలు కనిపిస్తాయి. రక్తపింజర కాటు వేసిన 30 నిమిషాల్లో ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించాలి. లేకపోతే పరిస్థితి విషమించి చనిపోయే ప్రమాదముంది. సముద్ర పాము కాటువేస్తే కండరాల సమస్య ఎక్కువవుతుంది. వైద్యం అందడం ఆలస్యమైతే కిడ్నీపై ప్రభావం చూపి మరణించే ప్రమాదం ఉంది. అయితే, సముద్ర పాముకాటుకు గురైన వారిలో 85 శాతం మంది మరణం నుంచి తప్పించుకున్నవారే.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు** పాము కాటువేస్తే ముందుగా ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా గాట్లను గమనించాలి. ఒకటి లేదా రెండు గాట్లు ఉంటే పాము కాటు వేసిన ప్రదేశం నుంచి ఒక అడుగు పైభాగంలో గుడ్డముక్క/తాడుతో రక్త సరఫరాకు అంతరాయం కలగకుండా కట్టాలి. వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో చేర్పించాలి. ఎట్టి పరిస్థితుల్లో నోటి ద్వారా విషాన్ని బయటకు తీయడానికి ప్రయత్నించకూడదు. విషం లేని పాము కాటు వేసిందని తెలిసినప్పటికీ అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలి. ఆందోళన చెందకూడదు పాముకాటుకు గురైన వ్యక్తి ఆందోళన చెందకూడదు. దీనివల్ల రక్తప్రసరణ నియంత్రణలో ఉంటుంది. ఆసుపత్రికి వచ్చిన వెంటనే టెట్‌వాక్ ఇంజక్షన్ ఇస్తాం. కొన్నిసార్లు ఏ పాము కాటువేసిందో నిర్ధారించలేం.

# ఏపీ సముద్ర తీరానికి మహర్దశ..

ఈ భాగస్వామ్యం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ భారీ పెట్టుబడితో రాష్ట్రంలో సుమారు 10,000 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని వెల్లడించారు. పోర్టుల ప్రణాళిక, టెర్మినల్ కార్యకలాపాల్లో ఏపీఎం టెర్మినల్స్‌కు ఉన్న అంతర్జాతీయ అనుభవం, రాష్ట్రానికి ఉన్న వ్యూహాత్మక ప్రయోజనాలతో కలిసి ఆంధ్రప్రదేశ్ సముద్ర వాణిజ్య రంగంలో ఇదొక మైలురాయిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశ తూర్పు తీరానికి 'మారిటైమ్ గేట్‌వే'గా, 'లాజిస్టిక్స్ హబ్'గా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందరరేగా పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఆ దిశగా వేసిన ఒక బలమైన అడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు.

# అర్హులైన వారి పింఛన్ రద్దు కాదు

పింఛన్ల విషయంలో అర్హులైన దివ్యాంగులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పెద్దఎత్తున దివ్యాంగ పింఛన్లు తొలగిస్తున్నారంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో గురువారం సచివాలయంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పింఛన్లు పొందుతున్న వారిపై ఇటీవల జరిపిన పునఃపరిశీలన వివరాలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. ఈ ప్రక్రియలో అనర్హులను గుర్తించినట్లు చెప్పారు. అన్ని విధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి.. ఎలాంటి వైకల్యం లేకుండానే కొంత మంది దివ్యాంగ పింఛన్లు పొందుతున్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. అనర్హులను ధ్రువీకరించడానికి ప్రత్యేక వైద్య బ ృందాలను నియమించి, పింఛన్ అనర్హులను నిర్ధారించినట్లు వెల్లడించారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి స్పందిస్తూ.. నకిలీ పింఛన్లు మాత్రమే తొలగించాలని, అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ వ్యక్తికి పింఛన్ రద్దు కాకూడదని అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న పింఛన్లన్నీ యథావిధిగా కొనసాగుతాయని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పింఛన్, హెల్త్ పెన్షన్ పొందేవారికి కూడా ఎప్పటిలా నెలనెలా పింఛన్ అందించాలని స్పష్టం చేశారు. వారికి పంపించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ మద్దతు ఎవరికో

## ప్రకటించిన బొత్స సత్యనారాయణ

ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. బీజేపీ నాయకులు తమను సంప్రదించి మద్దతు కోరారని, దీనికి తమ పార్టీ సానుకూలంగా స్పందించిందని ఆయన తెలిపారు. ఈ సందరరేగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, తమ పార్టీ ఆవిర్భావమే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా జరిగిందని గుర్తుచేశారు. గతంలో జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో కూడా ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. కేవలం ఎన్నికల్లోనే కాకుండా, పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక కీలక బిల్లులకు కూడా వైసీపీ మద్దతు తెలిపిందని వివరించారు. దేశ ప్రయోజనాల ద ృష్ట్యా, అనవసరమైన 'నంబర్ గేమ్' ఉండకూడదనే ఉద్దేశంతోనే ఎన్డీయేకు మద్దతు ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గతంలో రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రణబ్ ముఖర్జీకి, ఆ తర్వాత ద్రౌపది ముర్ముకు కూడా మద్దతు ఇచ్చిన విషయాన్ని బొత్స గుర్తుచేశారు. అంతేకాకుండా, 2019లో ఆర్టికల్ 370 రద్దు, రైతు చట్టాలు, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రతిపాదన వంటి అంశాల్లోనూ కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలిచామని తెలిపారు.

# ఏడు రోజుల్లో వివరణ ఇవ్వండి

## అమరావతిపై దుష్ప్రచారం చేసిన అధికారికి మెమో

COMMERCIAL TAXES DEPARTMENT
ANDHRA PRADESH

ఇటీవల కురిసిన వర్షాలకు అమరావతి మునిగిపోయిందంటూ సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసిన ప్రభుత్వ అధికారి ఎస్. సుభాష్ చంద్రబోస్‌కు వాణిజ్యపన్నుల శాఖ గురువారం మెమో ఇచ్చింది. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. 'ఆంధ్రజ్యోతి' సహా ఇతర మీడియాల్లో వచ్చిన కథనాల ఆధారంగా ఈ మెమో జారీ చేసినట్టు తెలిపింది సుభాష్ వాణిజ్య పన్నుల శాఖ విభాగం తిరుపతి ప్రాంతీయ ఆడిట్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. అమరావతిపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ ఫేస్‌బుక్‌లో 18న వివాదాస్పద పోస్టులు పెట్టడాన్ని క్రమశిక్షణారాహిత్యంగా ఆ శాఖ చీఫ్ కమిషనర్ బాబు.ఎ మెమోలో పేర్కొన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ నిబంధనలు 1964లోని రూల్ 3(1), 3(2), రూల్ 17ను ఉల్లంఘించినట్టు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపైనా, ప్రభుత్వ కార్యక్రమాలపైనా దుష్ప్రచారం చేయడం సహజమే. కానీ, ఒక ప్రభుత్వ అధికారి వాళ్లకి వంత పాడడం క్రమశిక్షణారాహిత్యం... అందుకే ప్రభుత్వం వివరణ కోరుతూ మెమో జారీ చేసిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

# యూరియా కొరతపై ప్రభుత్వం ద ృష్టి

**రాష్టానికి రావాల్సింది లక్షా 50 వేల టన్నులు**

**దీనికోసం కేంద్రంతో నిరంతర సంప్రదింపులు**

**10 రోజుల్లో 31,632 టన్నుల రాక!**

రాష్ట్రంలో యూరియా కొరతపై ప్రభుత్వం ద ృష్టి సారించింది. ఆగస్టులో లక్షా 65వేల టన్నులు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు 65వేల టన్నులు వచ్చింది. ఇంకా లక్ష టన్నులు రావాల్సి ఉంది. జూలైలోనూ 50వేల టన్నులు తక్కువ వచ్చింది. దీంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది. గత నెల, ఈ నెల వర్షాలు విస్తారంగా కురవడంతో పంటల సాగు పుంజుకుంది. దీంతో యూరియాకు డిమాండ్ వచ్చింది. మరోవైపు ఐపీఎల్, సీఐఎల్ నౌకలు ఆలస్యం కావడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రమైంది. అందువల్ల కోటా ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన మొత్తం యూరియాను ఈ నెలలోనే పంపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ నెల 25న నౌకలపై గంగవరం పోర్టుకు వచ్చే 18వేల టన్నుల్లో సరుకు మొత్తం ఇవ్వాలని, 28న కాకినాడ పోర్టుకు రానున్న 42వేల టన్నుల్లో కనీసం 25వేల టన్నులు ఇవ్వాలని కేంద్ర ఎరువుల మంత్రిత్వ శాఖను కోరినట్లు వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు గురువారం రాత్రి 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. గంగవరం, కాకినాడ పోర్టుకు రావల్సిన నౌకలు.. విపత్తుల వల్ల ఆలస్యమైతే ఇబ్బంది లేకుండా ఈ నెల 23న ధమ్రా(ఒడిశా) పోర్టుకు వచ్చే ఐపీఎల్ యూరియాను రాష్ట్రానికి ఇవ్వాలని కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖను కోరారు. ఈ నెల 24న కరైకల్(పాండిచ్చేరి) పోర్టుకు వచ్చే 8,100 టన్నుల సీఐఎల్ యూరియాలో 7,800 టన్నులు 26, 27 తేదీల్లో విజయనగరం, ద్వారపూడి, కేసీ కెనాల్, తాడేపల్లిగూడెం, గుడివాడ, నంద్యాలకు చేరనుంది. రానున్న 10 రోజుల్లో రాష్టానికి 31,632 టన్నుల యూరియా వస్తుందని అధికారులు చెప్తున్నారు.



# గర్భధారణ సమయంలో ఆరోగ్య సంరక్షణపై సూచనలు

## డాక్టర్ కళా సౌందర్య

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గర్భం అనేది ఒక అదుభుతమైన ప్రయాణం. ఈ సమయంలో తల్లి ఆరోగ్యం, బిడ్డ పెరుగుదల రెండూ చాలా కీలకం. అందుకే, ప్రఖ్యాత గైనకాలజిస్ట్ డాక్టర్ కళా సౌందర్య గారు గర్భిణీలకు ఈ ప్రయాణాన్ని సురక్షితంగా, ఆనందంగా పూర్తి చేయడానికి కొన్ని విలువైన సూచనలు ఇస్తున్నారు.

1. **ఆరోగ్యకరమైన ఆహారం:** గర్భధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం చాలా అవసరం. డాక్టర్ కళా సౌందర్య గారు గర్భిణీలు ప్రతీ రోజు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచిస్తారు. **ఫోలిక్ యాసిడ్:** గర్భం ధరించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మరియు మొదటి మూడు నెలల్లో ఫోలిక్ యాసిడ్ తప్పనిసరి. ఇది బిడ్డ మెదడు మరియు వెన్నుపాము అభివ ృద్ధికి సహాయపడుతుంది. **ఐరన్:** రక్తహీనతను నివారించడానికి ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహారాలు (ఆకుకూరలు, బీన్స్, డ్రై ఫ్రూట్స్) తీసుకోవాలి. **కాల్షియం:** బిడ్డ ఎముకల పెరుగుదలకు కాల్షియం అవసరం. పాలు, పెరుగు, జున్ను వంటి పాల ఉత్పత్తులను ఆహారంలో చేర్చుకోవాలి.

2. **రెగ్యులర్ చెకప్‌లు:** గర్భధారణ సమయంలో ప్రతి నెలా డాక్టర్‌ను తప్పకుండా కలవాలి. డాక్టర్ కళా సౌందర్య గారు చెకప్‌ల ప్రాముఖ్యతను నొక్కి చెబుతారు. ఎందుకంటే: గర్భ పర్యవేక్షణ: బిడ్డ ఎదుగుదల మరియు తల్లి ఆరోగ్యం ఎలా ఉందో తెలుస్తుంది. **స్కానింగ్:** ముఖ్యమైన స్కానింగ్‌ల ద్వారా బిడ్డ అవయవాల అభివ ృద్ధిని మరియు ఇతర సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు. **టీకాలు:** అవసరమైన టీకాలు సరైన సమయంలో వేయించుకోవాలి.

3. **శారీరక శ్రమ:** గర్భంతో ఉన్నంత మాత్రాన పూర్తిగా విశ్రాంతి తీసుకోవాల్సిన అవసరం లేదు. డాక్టర్ సూచనల మేరకు తేలికపాటి వ్యాయామాలు చేయాలి. **నడక:** రోజూ 30 నిమిషాల పాటు నడవడం మంచిది. ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు ప్రసవాన్ని సులభతరం చేస్తుంది. గర్భధారణ యోగా: ఇది శరీరాన్ని బలోపేతం చేస్తుంది మరియు ప్రసవానికి సిద్ధం చేస్తుంది.

4. **మానసిక ఆరోగ్యం:** శారీరక ఆరోగ్యంతో పాటు, మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. డాక్టర్ కళా సౌందర్య గారు గర్భిణీలు ఒత్తిడి లేకుండా ఉండాలని సలహా ఇస్తారు. **సంగీతం:** మీకు ఇష్టమైన సంగీతం వినడం, పుస్తకాలు చదవడం లేదా మెడిటేషన్ చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. సానుకూల ద ృక్పథం: కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో సరదాగా గడపడం వల్ల ఒంటరితనం దూరమవుతుంది.

**ముఖ్య సూచన:** గర్భిణీలు ఎలాంటి మందులు వేసుకోవాలన్నా, లేదా ఏవైనా ఆరోగ్య సమస్యలు వచ్చినా, సొంత నిర?యాలు తీసుకోకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని డాక్టర్ కళా సౌందర్య గారు ప్రత్యేకంగా సూచిస్తారు. ఈ చిన్న చిన్న జాగ్రత్తలతో గర్భధారణ ప్రయాణం సుఖంగా, సంతోషంగా ముగుస్తుంది. అలాగే డాక్టర్ కళా సౌందర్య గురించి మరికొన్ని విషయాలు

**డాక్టర్ కె. కళా సౌందర్య: ప్రొఫెషనల్ వివరాలు** డాక్టర్ కళా సౌందర్య గైనకాలజీ మరియు అబ్‌స్టెట్రిక్స్ (ప్రసూతి శాస్త్రం) విభాగంలో నిపుణురాలు. ఆమె కర్నూలులో ప్రముఖమైన గైనకాలజిస్ట్‌లలో ఒకరు. ప్రాక్టీస్ చేసే ప్రాంతం: జి.ఎన్.ఆర్. హాస్పిటల్, కర్నూలు.

**అర్హతలు:** (బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) (డాక్టర్ ఆఫ్ మెడిసిన్ (డిప్లొమా ఇన్ గైనకాలజీ అండ్ అబ్‌స్టెట్రిక్స్) – ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి. **అనుభవం:** ఆమెకు ఈ రంగంలో ఒక దశాబ్దానికి పైగా అనుభవం ఉంది. ఆమె అందించే వైద్య సేవలు డాక్టర్ కళా సౌందర్య గారు స్త్రీల ఆరోగ్యానికి సంబంధించి అనేక రకాల వైద్య సేవలను అందిస్తారు. అందులో ముఖ్యమైనవి: సాధారణ మరియు హై-రిస్క్ గర్భధారణలు: సాధారణ ప్రసవాలు, అలాగే గర్భధారణ సమయంలో ఎదురయ్యే సమస్యలు (ఉదాహరణకు, అధిక రక్తపోటు, మధుమేహం) ఉన్న వారికి ప్రత్యేక సంరక్షణ అందిస్తారు. సిజేరియన్ మరియు లాపరోస్కోపిక్ సర్జరీలు: అవసరమైన సందర్భాలలో సురక్షితమైన సిజేరియన్ ప్రసవాలు మరియు లాపరోస్కోపిక్ ప్రక్రియలను నిర్వహిస్తారు. సంతానలేమి చికిత్సలు: సంతానలేమి సమస్యలతో




బాధపడేవారికి సరైన మార్గనిర్దేశనం మరియు చికిత్స అందిస్తారు. నెలసరి సమస్యలు మరియు గర్భసంచి సంబంధిత వ్యాధులు: నెలసరిలో ఉండే ఇబ్బందులు, గర్భసంచిలో ఫైబ్రాయిడ్స్ (కణితులు) వంటి సమస్యలకు చికిత్స చేస్తారు.

**ప్రత్యేకత మరియు రోగుల అభిప్రాయం** డాక్టర్ కళా సౌందర్య తన రోగులకు ఇచ్చే సంరక్షణకు మరియు ఆమె కష్టపడి పని చేసే నైపుణ్యానికి మంచి పేరు పొందారు. ఆమె రోగుల పట్ల చూపించే ఓర్పు, వారి సమస్యలను శ్రద్ధగా వినడం, మరియు సురక్షితమైన ప్రసవాలకు ఆమె చేసే క ృషికి మంచి ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా, క్లిష్టమైన కేసులను కూడా ఆమె విజయవంతంగా పరిష్కరిస్తారని పలువురు రోగులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఆమె కేవలం చికిత్సకే పరిమితం కాకుండా, గర్భధారణ సమయంలో తల్లి మరియు బిడ్డ ఆరోగ్యానికి సంబంధించిన జాగ్రత్తలను, సరైన పోషకాహారాన్ని కూడా వివరిస్తారు. ఇది ఆమెను కేవలం ఒక వైద్యురాలిగానే కాకుండా, రోగులకు పూర్తిస్థాయిలో తోడ్పాటునందించే నిపుణురాలిగా నిలబెడుతుంది.

# షుగర్, థైరాయిడ్, బీపీ: వాటి జాగ్రత్తలు జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ చంద్రశేఖర్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** షుగర్, థైరాయిడ్, బీపీ: ఈ ఆధునిక వ్యాధులపై జనరల్ ఫిజీషియన్ పోరాట మారుతున్న జీవనశైలి కారణంగా నేటి సమాజంలో అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), మరియు థైరాయిడ్ సమస్యలు సర్వసాధారణంగా మారాయి. ఈ వ్యాధులు ఒక్కసారి వచ్చాయంటే, జీవితాంతం జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంటుంది. ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడంలో జనరల్ ఫిజీషియన్ పాత్ర ఎంతో కీలకం. వారు ఈ వ్యాధులను కేవలం ఒక జబ్బులా కాకుండా, మొత్తం శరీర ఆరోగ్యంపై చూపించే ప్రభావం గురించి అవగాహన కల్పిస్తారు. షుగర్ (మధుమేహం) మరియు జనరల్ ఫిజీషియన్ పాత్ర: సమగ్ర చికిత్స: జనరల్ ఫిజీషియన్ కేవలం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి మందులు ఇవ్వడమే కాకుండా, ఈ వ్యాధి వల్ల భవిష్యత్తులో వచ్చే సమస్యలైన కంటి చూపు తగ్గడం, కిడ్నీ సమస్యలు, నరాల బలహీనత వంటి వాటిపై కూడా రోగులకు అవగాహన కల్పిస్తారు జీవనశైలి మార్పులు: ఆహార నియమాలు, వ్యాయామం, మరియు ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో సూచనలు ఇస్తారు. రెగ్యులర్ చెకప్‌లు: మందుల మోతాదును సర్దుబాటు చేయడానికి, మరియు షుగర్ స్థాయిలు అదుపులో ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి క్రమం తప్పకుండా చెకప్‌లు చేయించుకోవాలని సూచిస్తారు. థైరాయిడ్ సమస్యలు మరియు ఫిజీషియన్ పాత్ర: నిర్ధారణ మరియు చికిత్స: థైరాయిడ్ హార్మోన్ల హెచ్చుతగ్గులు (హైపోథైరాయిడిజం లేదా హైపర్‌థైరాయిడిజం) వలన కలిగే లక్షణాలను గుర్తించి, సరైన రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారు. మందుల నిర్వహణ: రోగి పరిస్థితిని బట్టి థైరాయిడ్ మందుల మోతాదును నిర?యిస్తారు మరియు వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తారు. మరిన్ని సలహాలు: థైరాయిడ్ వల్ల కలిగే బరువు పెరగడం లేదా తగ్గడం వంటి సమస్యలపై ఆహార నియమాలను సలహా ఇస్తారు.

రక్తపోటు (బీపీ) మరియు ఫిజీషియన్ పాత్ర: బీపీ నియంత్రణ: అధిక రక్తపోటు గుండెపోటు మరియు పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు. జనరల్ ఫిజీషియన్ బీపీని అదుపులో ఉంచడానికి మందులు మరియు జీవనశైలి మార్పులను సూచిస్తారు. ఉప్పు వినియోగం: ఆహారంలో ఉప్పు తగ్గించడం, పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం గురించి సలహా ఇస్తారు. వారానికోసారి పరీక్ష: ఇంట్లో బీపీని ఎలా చెక్ చేసుకోవాలో నేర్పిస్తారు, తద్వారా బీపీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చు.

**సాధారణ జ్వరాలు మరియు ఫిజీషియన్ పాత్ర:** సాధారణంగా జ్వరాలు వచ్చినప్పుడు మనం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉంటాము. కానీ జ్వరం ఒక సాధారణ వ్యాధి లక్షణం మాత్రమే. దాని వెనుక డెంగ్యూ, టైఫాయిడ్, లేదా ఇతర ఇన్‌ఫెక్షన్లు ఉండవచ్చు. జనరల్ ఫిజీషియన్ జ్వరానికి సరైన కారణాన్ని గుర్తించి, చికిత్సను అందిస్తారు సరైన రోగ నిర్ధారణ: జ్వరానికి కారణాన్ని తెలుసుకోవడానికి అవసరమైన రక్త పరీక్షలు సూచిస్తారు. హోమ్ కేర్: సరైన విశ్రాంతి, ఎక్కువ ద్రవాలు తీసుకోవడం, మరియు మందులను ఎలా



ఉపయోగించాలో సలహా ఇస్తారు.

**ముగింపు:** జనరల్ ఫిజీషియన్ కేవలం వ్యాధికి చికిత్స చేసేవారు మాత్రమే కాదు, వారు మొత్తం కుటుంబ ఆరోగ్యానికి ఒక గైడ్ లాంటి వారు. వారు ఈ దీర్ఘకాలిక వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ, సరైన అవగాహన, మరియు జీవనశైలి మార్పుల ద్వారా రోగులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి సహాయం చేస్తారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిఎస్ఎన్ఎల్ నుండి బంపర్ ఆఫర్లు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బిఎస్ఎన్ఎల్, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం అదుభుతమైన ఆఫర్లను ప్రకటించింది. కేవలం రూ.400లకే ట్రిపుల్ ప్లే సర్వీసులను, మరియు రూ.1లకే ఫ్రీడమ్ ప్లాన్‌ను అందిస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ శ్రీ జి. రమేష్ తెలిపారు. గురువారం నాడు స్థానిక బిఎస్ఎన్ఎల్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

ట్రిపుల్ ప్లే సర్వీసులు: ఒకే ప్లాన్‌లో అన్నీ నెలకు కేవలం రూ.400 చెల్లించి, వినియోగదారులు ఒకే ప్లాన్‌లో అనేక సేవలను పొందవచ్చని జి. రమేష్ తెలిపారు. ఈ ప్లాన్ ద్వారా హై స్పీడ్ ఇంటర్నెట్: వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు. టీవీ ఛానెళ్లు: ఈటీవీ, మా టీవీ, జెమినీ టీవీ, జీ టీవీ వంటి ప్రముఖ ఛానెళ్లతో సహా 400కు పైగా టీవీ ఛానెళ్లు. ఓటీటీ సేవలు: 9 ప్రముఖ ఓటీటీ అప్లికేషన్లు. వాయిస్ కాలింగ్: భారతదేశమంతటా అపరిమితమైన వాయిస్ కాల్స్. ఈ ప్లాన్ కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలోని అన్ని పట్టణాలు, నగరాలు మరియు గ్రామాలలో అందుబాటులో ఉంటుందని




ఆయన తెలిపారు. వినియోగదారులు వెబ్‌సైట్ ద్వారా, 1800 4444కు వాట్సాప్‌లో '%ఎఱ%' అని మెసేజ్ పంపి లేదా సమీపంలోని బిఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీస్ సెంటర్లను సంప్రదించి ఈ ప్లాన్‌ను పొందవచ్చని సూచించారు. ఇప్పటికే ఫైబర్ కనెక్షన్ ఉన్న కస్టమర్లు కేవలం రూ.140లతో రీఛార్జ్ చేసుకుని టీవీ సేవలను పొందవచ్చని పేర్కొన్నారు.

**రూ.1కే బిఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ప్లాన్** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆత్మనిర్భర్ భారత్'లో భాగంగా బిఎస్ఎన్ఎల్ పూర్తి స్వదేశీ సాంకేతికతతో 4జీ సేవలను దేశవ్యాప్తంగా ప్రారంభించింది. దీనిని పురస్కరించుకుని బిఎస్ఎన్ఎల్ ఫ్రీడమ్ ఆఫర్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్ కింద: ఉచిత సిమ్: ఈ నెలలో కొత్త బిఎస్ఎన్ఎల్ సిమ్ పూర్తి ఉచితంగా లభిస్తుంది. రీఛార్జ్: కేవలం రూ.1/- రీఛార్జ్‌తో 30 రోజుల పాటు రోజుకు 2 జీబీ డేటా, అపరిమిత వాయిస్ కాల్స్ మరియు 100 ఎస్ఎంఎస్‌లను పొందవచ్చు. పోర్టింగ్: ఇతర ఆపరేటర్ల నుండి బిఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ అయ్యేవారికి కూడా ఈ ఆఫర్ వర్తిస్తుంది.

**బిజినెస్ అవకాశాలు** బిఎస్ఎన్ఎల్‌తో కలిసి పని చేయడానికి స్థానిక కేబుల్ ఆపరేటర్లు (%ూజూం%) మరియు మల్టిపుల్ సర్వీస్ ఆపరేటర్లకు (%మీూం%) ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ తెలిపారు. వీరికి 50% కమిషన్‌తో బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ద్వారా ఇంటర్నెట్ మరియు టీవీ సేవలను కస్టమర్లకు అందించే అవకాశం ఉంటుందని, వివరాలకు 9422464999 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో బిఎస్ఎన్ఎల్ డీజీఎం శ్రీ కె. రాజేశ్వరరావు, ఐఎఫ్ఏ శ్రీమతి డి. శ్రీలత, ఏజీఎంలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా పార్వతమ్మ పదవీ స్వీకారం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివ ృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా కె. పార్వతమ్మ ఈరోజు విజయవాడ, గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవన్‌లో పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే శ గౌరు చరితా రెడ్డి , టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ , తెలంగాణ మాజీ స్పీకర్ మరియు ప్రస్తుత ఎమ్మెల్సీ మధుసూదనాచారి , అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, ముఖ్య అతిథులు పార్వతమ్మ కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమం మరియు అభివ ృద్ధికి ఆమె క ృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ పదవి ద్వారా ఆమె తమ సామాజిక వర్గానికి మరింత సేవలు అందించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన చైర్మన్ పార్వతమ్మకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పదవి తమ సామాజిక వర్గానికి మరింత ప్రాతినిధ్యం కల్పిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఐటిఐ కళాశాలల్లో ప్రవేశాలకు మరో అవకాశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి రెండో విడత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 26వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కర్నూలు ప్రభుత్వ ఐటీఐ (ప్రధానం) ఒక ప్రకటనలో తెలిపింది.

**ముఖ్యమైన తేదీలు మరియు వివరాలు:** రెండో విడత దరఖాస్తు గడువు: ఆగస్టు 26, 2025 దరఖాస్తు విధానం: వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి దరఖాస్తు చేసుకున్న వారికి సూచన: దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌లతో పాటు వాటి జిరాక్స్ కాపీలను తీసుకుని ఆగస్టు 29, 2025న ఉదయం 10:30 గంటలకు కర్నూలు ప్రభుత్వ ఐటీఐకి కౌన్సెలింగ్‌కు హాజరు కావాలి. కౌన్సెలింగ్ వివరాలు: అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్‌ల ఆధారంగా వారికి నచ్చిన ట్రేడ్‌ను ఎంచుకోవచ్చు. సీట్ల లభ్యత: ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, కార్పెంటర్ తదితర ట్రేడులలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ కౌన్సెలింగ్‌లో భర్తీ చేస్తారు. అభ్యర్థులు తమ పూర్తి వివరాలను తెలుసుకోవడానికి ప్రభుత్వ ఐటీఐ, కర్నూలు కళాశాలను నేరుగా సంప్రదించాలని కోరారు. ఇది కేవలం దరఖాస్తు చేసిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుందని, కొత్తగా దరఖాస్తు చేసే అభ్యర్థులు ఈ తేదీ తర్వాత కౌన్సిలింగ్‌కు హాజరు కావడానికి అర్హులు కారని ప్రకటనలో స్పష్టం చేశారు. ఇంకా వివరాల కోసం: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, కర్నూలు. (సహాయ సంచాలకులు (ఎఫ్.ఎ.సి.))

## కౌతాళం మండలానికి 2000 టన్నులు యూరియా సప్లై చేయాలని.

## చిన్న సన్న కారు రైతులందరికీ యూరియా ఇవ్వాలి. రైతు సంఘం డిమాండ్.!




**పల్లె వెలుగు న్యూస్ కోసిగి** ఈరోజు రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదోనిలో డివిజనల్ వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు రైతులందరికీ యూరియా సప్లై చేయాలని, పక్కదారి పడుతున్న యూరియను అరికట్టాలని ధర్నా చేసి వ్యవసాయ ఏడి గారికి మెమొరండం ఇవ్వడం అయినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు, జిల్లా ఉపాధ్యక్షు లు కే మల్లయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఆదోని డివిజన్లో యూరియా కొరత చాలా తీవ్రంగా ఉన్నది. యూరియా డైరెక్ట్ గా ఆదోనికి వ్యగన్లు తెప్పిస్తే సమస్య తీరుతుంది . కర్నూల్ కు వ్యగన్లు రావడంతో ప్రయాణ చార్జీలు అధికవడముతో ప్రైవేట్ వ్యాపారస్తులు యూరియా తీసుకోవడానికి ముందుకు రాలేక పోతున్నారు. వ్యవసాయ అధికారులకు %=దీఖ% లకు ఒక్కటే ఇవ్వడంతో వ్యవసాయ అధికారులు యూరియాను అందరికీ సమానంగా పంచడంలో విఫ్లమవుతున్నారని వారు అన్నారు. %=దీఖ% లకు, ప్రైవేట్ వ్యాపారస్తులకు, సొసైటీలకు అందరికి ఏరియా సప్లై చేయాలని వారు డిమాండ్ చేయడమైనది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వము యూరియా మీద ద ృష్టి పెట్టి డివిజనకు సరిపోయే యూరియా తెప్పించడానికి క ృషిచేసి, వ్యవసాయ అధికారులకు సహకరించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తున్నా. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు సంఘం ఆదోని మండల కార్యదర్శి అయ్యప్ప, హనుమంత రెడ్డి, వీరారెడ్డి కౌతాళ మండలం కార్యదర్శి బి ఈ రన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే లింగన్న,ఈ తిక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సచివాలయం సిబ్బందిని ఆదేశించారు.. గురువారం క ృష్ణగిరి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలిస్తూ, సిబ్బంది హాజరు తో పాటు వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు... సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను త్వరితగతిన అందించాలని, అలసత్వం వహించకూడదన్నారు... ప్రజలకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.. ప్రతి రోజు సేవలకు సంబంధించి ఎన్ని గ్రీవెన్స్ లు వస్తున్నాయని, ఇప్పటివరకు ఈ క్రాప్ బుకింగ్ ఎంత మేరకు పూర్తి చేశారని కలెక్టర్ సచివాలయం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎంపిడిఓ మోహన్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మహేంద్ర, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి: ఆర్.జి.ఎన్. హ్యూమన్ రైట్స్ అసోసియేషన్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటిగుంతలో పడి ఆరుగురు చిన్నారులు మ ృతి చెందిన ఘటనపై ఆర్.జి.ఎన్. హ్యూమన్ రైట్స్ %ఛ% యాంటీ అసోసియేషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దురటనలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేసింది. గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఆర్.జి.ఎన్. హ్యూమన్ రైట్స్ %ఛ% అసోసియేషన్ రాయలసీమ ఇంచార్జి బి. విజయ్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం సత్యనారాయణ, మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. ఆజాద్ మాట్లాడుతూ, భవిష్యత్ ఉన్న ఆరుగురు విద్యార్థులు– శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మరియు మహబూబ్‌లు– ఐదో తరగతి చదువుతూ ఇలా విషాదాంతం కావడం అత్యంత దురద ృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం వారి కుటుంబాలకు తీరని కడుపుకోతను మిగిల్చిందని, ఈ బాధాకరమైన సమయంలో ప్రభుత్వం వారికి అండగా నిలవాలని వారు కోరారు. మ ృతుల కుటుంబాలకు తక్షణమే భరోసా కల్పించి, ఆర్థికంగా సహాయం అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పూల మొక్కలు నాటిన పిడి

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 21,:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న కడమల కాల్వ గ్రామంలో శివ నందీశ్వర స్వామి ఆలయంలో లోపలి ప్రాంగణంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొబ్బరి పూల మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లీలావతి, ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ వసుధ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి,తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిగారి భూపాల్, పాపయ్య,మల్లికార్జున, మండల ఉపాధ్యక్షులు రాగల రమణ, తో పాటు గ్రామ పెద్దలు,ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



### పదవ తరగతి ఉన్నత విద్యకు పునాది
### విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి
### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ....పదవ తరగతిలో ఉత్తీర్?త ఉన్నత విద్యకు పునాది అని, పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్?త సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం క ృష్?గిరి మండల కేంద్రం లోని ఏపీ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.. జిల్లా కలెక్టర్ ముందుగా టీచర్లతో సమావేశం అయ్యారు..బోధన ఎలా చేస్తున్నారు, ఎంత మంది ఉపాధ్యాయులున్నారు అని ప్రిన్సిపల్ ను అడిగి తెలుసుకున్నారు.. హాజరు పట్టికను పరిశీలించారు..21 మంది సిబ్బంది ఉన్నారని, కంప్యూటర్ టీచర్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్ట్ లు ఖాళీ గా ఉన్నాయని ప్రిన్సిపల్ తెలిపారు..ఈ పోస్టులను భర్తీకి ఉన్నతాధికారులకు పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు..పదవ తరగతిలో గత ఏడాది 86 శాతం ఉత్తీర్?త సాధించారని, 14 శాతం ఎందుకు సాధించలేకపోయాం అని విశ్లేషించుకుని, ఈ ఏడాది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్?త సాధించేలా ద ృష్టి పెట్టాలన్నారు..ఏ సబ్జెక్ట్ లో ఎక్కువ ఫెయిల్ అయ్యారో, ఆ సబ్జెక్ట్ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం వంట గదిని పరిశీలించారు.. గుడ్లపై రంగులు లేకపోవడంతో ఎందుకు రంగులు లేవని అధికారులను ప్రశ్నించారు..మోడల్ స్కూల్ లకు సరఫరా చేసే గుడ్ల కు రంగులు ఉండవని ఉపాధ్యాయులు వివరించారు.. గుడ్ల సైజ్, నాణ్యత ను మండల విద్యా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రుచిగా, శుచిగా భోజనం అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో సంభాషించారు.. బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు.. పదవ తరగతి లో ఉత్తీర్?త ఉన్నత విద్యకు పునాది వేస్తుందని, మంచి మార్కులు సాధించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిర్మలా కుమారి, ఎం ఈ వో మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి -సిఐటియు



నంద్యాల ఆగస్ట్ 21 . పల్లె వెలుగు :జిల్లాలో ఉన్న ఆటో డ్రైవర్లకు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారుల దాడులు నరకాలని నేరస్తులుగా చిత్రీకరించే జీవో నెంబర్ 21 రద్దు చేయాలని శ్రీ శక్తి పథకం వచ్చిన తర్వాత డ్రైవర్ల జీవితాలు చాలా అగమ్యగోచరంగా ఉన్నాయి వారిని ఆదుకున్నందుకు వాహన మిత్ర పథకం ద్వారా 25 వేల రూపాయలు ఇవ్వాలని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం ద ృష్టిలో పెట్టుకుని సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయకుంటే అవసరమైతే చలో విజయవాడ కైనా ఆటో డ్రైవర్లు సిద్ధపడాల్సి వస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు ఏపీ ఆటో వర్కర్స్ అండ్ ట్రాలీ డ్రైవర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు అధ్యక్షత వహించగా ఈ సమావేశంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ తో పాటు ఆటో యూనియన్ నాయకులు చైన్ సింగ్, నాగరాజు, ఓబులేసు, నాగేంద్ర, సురేష్,గంగయ్య,బాలు, స్వామన్న లతోపాటు 200 మంది డ్రైవర్లు పాల్గొనడం జరిగింది.అనంతరం సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఆటోవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. ప్రభాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నత చదువులు చదువుకున్న యువత ఉద్యోగాలు లేని నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక ప్రైవేట్ ఫైనాన్సర్ల వద్ద అప్పులు, బ్యాంకుల్లో లోన్లు తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఇ.ఎం.ఐలు చెల్లిస్తూ, పిల్లల్ని చదివించుకుంటూ, కుటుంబాలను పోషించుకుంటూ జిల్లాలో సుమారు ప్రత్యక్షంగా, పరోక్షంగా 30 వేల కుటుంబాలు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఆటో డ్రైవర్లకు బాడుగలు తగ్గినాయని, కావున ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతింటుంది. ఆటో కార్మికులమైన మేము మహిళల ఉచిత బస్సు పథకానికి వ్యతిరేకం కాదు. మాకు బాడుగలు తగ్గుతాయి కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25,000 ఇచ్చి ఆదుకోవాలని కోరుచున్నాము. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో ఇబ్బందులు పడుతున్నాము. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్పై విధించిన వ్యాట్ తగ్గించాలి. 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలి. అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు తగ్గించాలి. ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలి. వాహన కొనుగోలుకి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలి. పట్టణ, మండల కేంద్రాలలో ప్రయాణికులకు అవసరమైనచోట పార్కింగ్ స్థలాలు కేటాయించాలి. ఓలా, ఉబర్ కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలి. వాహన ఫిట్నెస్ ఏ.టి.ఎస్ ఆటోమేటిక్ ట్రాక్లు ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలి. వాహన ఫిట్నెస్ ను ప్రభుత్వమే నిర్వహించాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహితలో డ్రైవర్లకు భారీ పెనాల్టీలు, జైలు శిక్షలు విధించే బి.ఎన్. ఎస్లోని 106(1) %e% (2) సెక్షన్లు రద్దు చేసేవిధంగా పార్లమెంట్లో మన ఎంపీలు డిమాండ్ చేయాలి. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో 30 వేలకు పైగా ఆటోలు ఉన్నాయని, ఈ ఆటో డ్రైవర్ల మీద ఆధారపడిన కుటుంబాలు దాదాపూగా లక్ష మందికి పైగా ఆధారపడి జీవిస్తూ ఉంటారు. ఇటువంటి వాళ్ళ జీవితం ప్రభుత్వం మరింత దిగజార్చే స్థాయికి తీసుకువస్తుంది. మహిళలకు ఉచిత బస్సు పథకం మంచిదే ఆహ్వానిస్తున్నాము. అయితే ప్రయాణీకుల పైన ఆధారపడిన ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ఇప్పటికే ఆటో డ్రైవర్ల పైన పోలీసుల, %ఔ% అధికారుల దాడులు విపరీతంగా పెరిగిపోయి చలానాలు, జరిమానాలు వేళల్లో వేయడం ద్వారా కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవి చాలదు అన్నట్లు ఇప్పుడు ఈ పథకం అమలు అయితే ఆటోలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వమే తీసుకువస్తుంది. కాబట్టి ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు గతంలో వాహన మిత్ర పథకం ద్వారా 10వేలు ఇచ్చి ప్రభుత్వం ఎంతోకొంత లబ్ధి చేకూర్చింది అది పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎత్తివేయడం జరిగింది. కాబట్టి మళ్లీ ఆ పథకాన్ని పునరుద్ధరించేలా ఆటో ఉన్న డ్రైవర్ కు కనీసం 25000 సంవత్సరానికి ఇచ్చి ఆదుకుంటే ఆటో డ్రైవర్ల కుటుంబాలను కొంత అప్పుల పాలు కాకుండా ఈఎమ్ఐ లు కట్టుకుని సాఫీగా సాగే అవకాశం ఉందని అన్నారు.



# శ్రీశైలం ఎమ్మెల్యే ను సస్పెండ్ చేయాలి.

### గిరిజన సంఘాల నేతలు డిమాండ్ .

పల్లె వెలుగు నంద్యాల. గిరిజన అటవీ శాఖ ఉద్యోగులపై ఎమ్మెల్యే బుడ్డా దాడి హేయం, అని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ తెలిపారు. ఎమ్మెల్యేను వెంటనే అరెస్టు చేయాలంటూ నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, ఎన్ టి ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల రాముడు, గిరిజన జాతీయ ఐక్య కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, ఎన్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగిరీ సుంకన్న మరియు ఇతర సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శ్రీశైలంలో అటవీ ఉద్యోగులపై దాడి చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని వారి అనుచరులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పార్టీ నుండి సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని గిరిజన సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్, రాగుల రాముడు, శ్రీనివాసులు నాయక్, సుంకన్న లు మాట్లాడుతూ మంగళవారం రాత్రి శ్రీశైలంలో శిఖరం వద్ద శ్రీశైలం ఎమ్మెల్యే మరియు వారి అనుచరులతో కలిసి మద్యం మత్తులో అటవీశాఖ గిరిజన ఉద్యోగులపై అరాచకం స ృష్టించి దౌర్జన్యానికి తెగబడ్డాడు. అటవీ సిబ్బంది పై దాడి చేసి ఉద్యోగులను వాహనంలో ఎక్కించుకొని కిడ్నాప్ చేసి అర్ధరాత్రి వరకు వాహనంలో తిప్పుతూ దాడి చేయడం హేయమైన చర్యని తీవ్రంగా ఖండించారు. ప్రజలచే ఎన్నుకోబడిన బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ గుండాల రౌడీల్లా ప్రవర్తించి అటవీ శాఖ అధికారులపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రామా నాయక్ , మరో ముగ్గురు ఉద్యోగులను చితకబాది వాహనంలో కొట్టుకుంటూ రాత్రంతా తిప్పి గెస్ట్ హౌస్ దగ్గర కాళ్ళ కింద కూర్చోబెట్టడం ఆ ప్రజాస్వామికం అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి పార్టీ సభ్యత్వం నుంచి తొలగించి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్యేను అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఉన్న గిరిజన సంఘ నాయకులతో కలిసి దశలవారీగా ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం







నంద్యాల . ఆగస్ట్ 21 . (పల్లె వెలుగు ):ఈగల్ ఐ.జి.పి. శ్రీ ఆకే రవి క ృష్ణ? ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారి ఉత్తర్వులమేరకు నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ లోని ఎస్వీఎస్ జూనియర్ కళాశాలలో నంద్యాల 2 వ పట్టణ ఇన్స్పెక్టర్ అస్రార్ బాష , ఎస్ఐ సురేశ్ మరియు నంద్యాల ఈగల్ టీమ్ వారు కలసి విద్యార్థులకు " డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నంద్యాల 2 వ పట్టణ ఇన్స్పెక్టర్ అస్రార్ బాష , మరియు సురేశ్ విద్యార్థులను ఉద్దేశించి దేశం అభివ ృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, యువతీ యువకులు, విద్యార్థులు సెల్ ఫోన్ , పొగాకు, గుట్కాలు, డ్రగ్స్ %e% గంజాయి అనే మహమ్మారిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారనీ, డ్రగ్స్ శరీరానికి హానికరం మాత్రమే కాదు కుటుంబాలను కూడా నాశనం చేస్తుందని వాటికి దూరంగా వుండి వారు తమ తల్లిదండ్రుల కష్టాలను ద ృష్టిలో వుంచుకొని, వారి బంగారు భవిష్యత్ కోసం పాటుపడాలని విద్యార్థులకు సూచించారు.గంజాయి రక్కసి గూర్చి వాటి వలన సమాజానికి కలిగే దుష్పరిణామాల గురించి వివరించి వారి సామాజిక బాధ్యతగా గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారమివ్వమని, వారి వివరములను గోప్యంగా ఉంచబడినవి తెలపడమైనది.ఈ కార్యక్రమంలో నంద్యాల 2 వ పట్టణ ఇన్స్పెక్టర్ అస్రార్ బాష , %ూ×% శ్రీ సురేశ్ , వారి సిబ్బంది మాధవ, క ృష్?మూర్తి, మరియు నంద్యాల ఈగల్ టీమ్ ప్రసాద్, మనోహర్, కళాశాల ప్రిన్సిపాల్ వారి సిబ్బంది పాల్గొనడమైనది.

# చాగలమర్రి శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా మాస శివరాత్రి పూజలు



పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థానంలో ప్రతి నెల మాస శివరాత్రి పూజలు వైభవంగా నిర్వహిస్తున్నారు.మాసశివరాత్రి సందర్భంగా శ్రీ బుగ్గమల్లేశ్వర స్వామి దేవస్థాన అన్నసత్ర కమిటీ సభ్యుల నేత ృత్వంలో ఉభయదారుల చేత జూటూరు సుబ్రమణ్యం సతీమణి సుబ్బలక్షుమ్మ కుమార్తె లక్ష్మీ దేవి ఆధ్వర్యములో శివునికి జలాభిషేకం , దూప దీప నైవేద్యము జరిపించారు.పూజ అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు క ృష్? శివ ప్రసాద్ , కోశాధికారి కూరపాటి వర ప్రసాద్ , కార్యదర్శి కామిశెట్టి మధుసూదన్ రావు ,కమిటీ సభ్యులు , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదర్పల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణ బాబు , కమిటీ సభ్యులు , గుండా సురేష్ బాబు సతీమణి ప్రసన్న లక్ష్మి కుమారుడు శశాంక్ , కుమార్తె లక్ష్మీ మోక్షశ్రీ , రవ్వ ఉపేంద్ర సతీమణి మాధవి , కుమార్తె తన్మయి , కుమారుడు మోక్షిత్ , తదితరులు పాల్గొన్నారు.




# వినాయక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు: ఎస్పీ విక్రాంత్ పాటిల్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: ఈ ఏడాది గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు గట్టిగా క ృషి చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు. గురువారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో మాట్లాడారు. వినాయక మండపాల అనుమతులకు ప్రత్యేక వెబ్సైట్వినాయక చవితి పండుగ సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులువుగా అనుమతులు పొందేందుకు పోలీసు శాఖ ప్రత్యేకంగా అనే వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఎస్పీ తెలిపారు. ఈ వెబ్సైట్లో దరఖాస్తుదారులు తమ చిరునామా, మండపం ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లు, నిమజ్జనం తేదీ, సమయం వంటి వివరాలు నమోదు చేయాలన్నారు. స్థానిక పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న మండపాలకు అనుమతులు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. అనుమతులు పొందిన దరఖాస్తుదారులు వెబ్సైట్ నుండి నేరుగా క్యూఆర్ కోడ్ పత్రాన్ని డౌన్లోడ్ చేసుకొని వినాయక విగ్రహాల వద్ద ఉంచుకోవాలని, గస్తీ తిరిగే పోలీసులు ఆ క్యూఆర్ కోడ్ను తనిఖీ చేస్తారని చెప్పారు.

నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు

రోడ్డు భద్రత: రోడ్డు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శబ్ద కాలుష్యం: విగ్రహాల వద్ద ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే భక్తి పాటలు ఉండాలని, పెద్ద శబ్దాలతో వ ృద్ధులకు, రోగులకు మరియు విద్యార్థులకు ఇబ్బందులు కలిగించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు: పెద్ద వినాయక విగ్రహాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు. **నిమజ్జనం:** కర్నూలులో సెప్టెంబర్ 4న నిమజ్జనం ఉంటుందని, అందుకు తగిన బందోబస్తులు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

**పోలీసు అధికారులకు ఇతర సూచనలు** కొత్త చట్టాల అమలు: కొత్తగా వచ్చిన చట్ట నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్ఎస్ లో డిజిటలైజ్ చేయాలని సూచించారు. పెండింగ్ కేసులు: పాత పెండింగ్ కేసులను తగ్గించి, కోర్టుల్లో ఉన్న కేసులను త్వరగా విచారణకు వచ్చేలా క ృషి చేయాలన్నారు. **నిఘా:** రౌడీ షీటర్లు, కిరాయి హంతకులకు ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్లలో కౌన్సెలింగ్ ఇవ్వాలని, వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. **విజిబుల్ పోలీసింగ్:** నేరాల నివారణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్లు, నాకా బందీలు, వాహనాల తనిఖీలను తరచుగా నిర్వహించాలని చెప్పారు. **నిర్లక్ష్యంపై చర్యలు:** ఖైదీల ఎస్కార్ట్ మరియు ఇతర విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని డిస్మిస్ చేయడానికి వెనకాడమని హెచ్చరించారు. ఈ సందర్భంగా గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత, భార్గవి, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.






# చిగిలి బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆలూరు నియోజకవర్గం, ఆస్పరి మండలం, చిగిలి గ్రామంలో నీటి కుంటలో పడి మృతి చెందిన ఐదుగురు విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

**ఆర్థిక సహాయం మరియు ఉద్యోగం డిమాండ్:** మృతి చెందిన విద్యార్థులు ఐదో తరగతి చదువుతున్నారని, వారి మరణం చాలా బాధాకరమని సుధాకర్ బాబు పేర్కొన్నారు. ఈ విషాద ఘటన పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఆ కుటుంబాల కడుపుకోత తీర్చలేనిదని, తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుభూతిని ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. అయితే, అంతటితో ఆగకుండా, ఆ నిరుపేద కుటుంబాలకు రూ.20 లక్షల ఆర్థిక సహాయం, రెండు ఎకరాల భూమి, మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది మానవతా దృక్పథంతో చేయాల్సిన పని అని, వారికి ఎంత సహాయం చేసినా తక్కువేనని ఆయన అన్నారు.

**కలెక్టర్‌కు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి:** విద్యార్థుల కుటుంబాలను ఆదుకునేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించి ఆర్థిక సహాయం, భూమి మరియు ఉద్యోగం కల్పించాలని సుధాకర్ బాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్.సి. బజారన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు ఇ. లాజరస్ పాల్గొన్నారు.

# మొండి గోడల మధ్య విద్యా బోధన

**అసంపూర్తిగా మిగిలి ఉన్న మొండి గోడల మధ్య ఇసుక నేలపై చిన్నారుల విద్య బోధన.**
**పరిశీలించిన డి ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు.**



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 21** ఈరోజు ఆదోని పట్టణంలోని మండగిరి గ్రామపంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశీలించిన డి ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలు మాట్లాడుతూ ఆదోని పట్టణం లో మండిగిరి పంచాయతీ లోఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సుమారు 500మంది పైగా చిన్నారి విద్యార్థులు నిత్యం పాఠశాలకు వస్తున్నారు.అయితే పాఠశాల నందు గదులు లేక అసంపూర్తిగా మిగిలి ఉన్న గదుల లాంటి నేలపై కూర్చొని విద్య నేర్చుకోవాల్సిన పరిస్థితి ఉందని డి ఎస్ ఎఫ్ ఉదయ్,ఆర్ పి ఎస్ ఎఫ్ బాలు పాఠశాలను సందర్శించి, పరిశీలించడం జరిగింది.అయితే పాఠశాల మొండి గోడలతో చిన్నారులకు స్వాగతం పలుకుతున్నాయి. చదువుకోవడానికి గదులు లేక ఇసుక నేలపై కూర్చొని విద్యాభ్యాసించాల్సిన పరిస్థితి ఉందని వారు తెలిపారు. ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని హంగూ, ఆరాటాలు చేస్తున్నాయి.అక్కడ మాత్రం పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉన్నప్పటికీ ఏమి చెయ్యలేని పరిస్థితి ఏర్పడింది.ఈ కార్యక్రమంలో రఘు,హరి,సునీల్ పాల్గొన్నారు.



# మట్టి మాఫియా వల్లనే చిగులి గ్రామంలో విషాదం

**వైయస్సార్ పార్టీ మట్టి మాఫియా వల్లనే చిగలి గ్రామంలో ఆరు మంది చిన్నారులు బలి.**
**అక్రమంగా మట్టిని తవ్వి పెద్ద పెద్ద గుంతలను వదిలేసిన మట్టి మాఫియా.**
**ఈరోజు ఆరు కుటుంబాల కడుపుకోతకు కారణం మట్టి మాఫియా.**
**బాధిత కుటుంబాలకు సంతాపం తెలిపిన మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు నూర్ అహ్మద్.**



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 21** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగళి గ్రామం వద్ద ఒక నీటి కుంటలో ఈత కోసం దిగి ఆరుగురు చిన్నారులు దుర్మరణం చెందటం బాధాకరం. దీనిపై మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి సంతాపం తెలియజేస్తుంది. మరణించిన చిన్నారుల ఆత్మలకు శాంతి కలగాలని, పిల్లల తల్లిదండ్రులకు దేవుడు. మనోనిబ్బరం, ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము. ఈ గుంటను అక్రమంగా గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో మట్టి మాఫియా వైకాపా నాయకులు తవ్వడం జరిగినట్లు మా దృష్టికి వచ్చింది.కావున చిన్నారుల మరణానికి మట్టి మాఫియాయే కారణం అని భావించాల్సి వస్తుంది. నేలను అక్రమంగా తవ్వి మట్టిని దొంగలించి ఈ కుంట ఏర్పడడానికి కారణమైన వైకాపా మట్టి మాఫియాను కఠినంగా శిక్షించాలని ఎంహెచ్పీఎస్ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.జగన్మోహన్ రెడ్డి పాలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి విధ్వంసం నిరంతరాయంగా సాగింది. ఆ ప్రకృతి విధ్వంసం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కోబోతున్నారో చిగళి గ్రామంలో జరిగిన ఈ సంఘటన ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. మట్టి మాఫియా అప్పట్లో ఎంత చెలరేగినా అప్పటి రెవెన్యూశాఖ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. మట్టి మాఫియా విచ్చలవిడిగా చెలరేగిపోయి ఎక్కడ పడితే అక్కడ గుంతలు తవ్వి మట్టి దొంగిలించుకొని పోవడం వల్ల అదేవిధంగా రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా ఉండటం వల్ల ఈరోజు చిగళి గ్రామం దురెటన జరిగిందని భావించవలసి వస్తుంది.జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన ప్రకృతి విధ్వంసంపై అధ్యయన కమిటీ వేసి ప్రకృతికి జరిగిన నష్టాన్ని పూడ్చేవిధంగా ప్రకృతిని దాని యొక్క ఉన్నత స్థితికి చేర్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## మృతి చెందిన చిన్నారుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

**నీటి గుంతలో పడి మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలి. - రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా అందించాలి.**



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 21** సీపీయుఎస్ ఐ జాతీయ కార్యదర్శి పి.కోదండ,సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు,బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ ,గంగపుత్ర సంఘం నాయకులు ప్రకాష్ మాట్లాడుతూ ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి గుంతలో పడి మృతి చెందిన చిన్నారులను,వారి కుటుంబాలను పరామర్శించారు.అనంతరం ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలోని ఘటన తీవ్ర ధ్రిగ్రారేతి గురిచేసిందన్నారు నీటి గుంతలో పడి ఆరుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన అందరిని తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయని అన్నారు.ఎంతో ఉన్నత భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా అర్ధాంతరంగా చనిపోవడం చాలా బాధాకరమని తెలిపారు.బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని కోరారు.చిన్నారుల మృతి పట్ల సంతాపాన్ని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో బాధిత కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్సగ్రిషియా ఇవ్వాలని కోరారు.

# కన్నీటి వీడ్కోలు!

## లండన్ లో మృతిచెందిన జీరా గిరీష్ అంతిమ యాత్ర
## కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే




**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 21** విదేశాల్లో హొళగుంద వాసి మరణం కుటుంబ సభ్యులను కలచివేసింది. రిటైర్డ్ హెడ్మాస్టర్ జీరా ఎర్రన్న కుమారుడు లండన్‌లో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్న జీరా గిరీష్ గత 15 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. జీరా గిరీష్ మృతదేహం మంగళవారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. బుధవారం ఆయన అంతక్రియలు హొళగుందలో నిర్వహించారు. అంతిమయాత్రలో బంధువులు, గ్రామస్తులు పాల్గొని కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబని ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యులు మరియు జిల్లా కమిటి సభ్యులు జడ్పిటిసి, కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీపీ, కో కన్వీనర్, మండల యూత్ అధ్యక్షుడు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## గ్రామీణ నిరుద్యోగ యువతకు ఎలక్ట్రీషియన్ శిక్షణ: కెనరా బ్యాంక్ ఆర్.సెట్.ఐ.

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు మరియు నంద్యాల జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కెనరా బ్యాంక్ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (%=ాజు×%) ఆధ్వర్యంలో ఉచితంగా ఎలక్ట్రీషియన్ (హౌస్‌వైరింగ్) శిక్షణను అందిస్తున్నట్లు డైరెక్టర్ జి. ప్రశాంత్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం 30 రోజుల పాటు జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ శిక్షణలో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి మరియు శిక్షణ సామగ్రిని అందిస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు మరియు విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ కాపీలతో కర్నూలులోని కెనరా బ్యాంక్ ఆర్.సెట్.ఐ. కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

**ముఖ్య వివరాలు:** **శిక్షణ పేరు:** ఎలక్ట్రీషియన్ (హౌస్‌వైరింగ్) **అర్హత**: గ్రామీణ ప్రాంతానికి చెందిన 18 నుండి 45 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువత. **గడువు:** 12.09.2025లోగా సంప్రదించగలరు. **అదనపు సమాచారం:** శిక్షణతో పాటు ఉచిత భోజనం, వసతి, మరియు శిక్షణ సామగ్రి లభిస్తుంది. సంప్రదించవలసిన నెంబర్: 63044 91236 ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు స్వయం ఉపాధి కల్పనపై పూర్తి అవగాహన కల్పించబడుతుందని డైరెక్టర్ జి. ప్రశాంత్ తెలిపారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎస్ఎఫ్ఐ, సిపిఎం పార్టీ నాయకులు.



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 21** కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటు చేసుకున్న నీటి కుంటలో పడి ఆరుగురు ఐదో తరగతి విద్యార్థులు మరణించడం అత్యంత విషాదకరమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సిపిఎం పార్టీ ఆస్పరి కార్యదర్శి బాలకృష? అన్నారు. గురువారం మృతుల కుటుంబాలను సందర్శించి విద్యార్థుల భౌతికాయానికి నివాళి అర్పించామన్నారు.ఈత ఆడేందుకు వెళ్ళిన విద్యార్థులు ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి చనిపోవడం తీవ్రంగా కలచివేసిందన్నారు ఉజ్వల భవిష్యత్తు పొందాల్సిన విద్యార్థులు ఇలా అర్ధంతరంగా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులు బాధ చూడలేక పోతున్నామని హై స్కూల్ దగ్గర గ్రావెల్ కోసం గుంతలు చేయడం వల్ల ప్రమాదం జరిగిందనీ గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చారన్నారు.ప్రభుత్వం ఆ పిల్లల కుటుంబాలుకు 50 లక్షల రూపాయలు ఎక్రేషియా ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా



**పల్లె వెలుగు న్యూస్ కోసిగి** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం కోసిగి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు వీరేష్ లు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు చేయలేదని వారు అన్నారు ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్పు చేయాలని అదేవిధంగా అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాచుటీ జీవోలో మార్పు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం డిమాండ్ తక్కువ అవినీతి పత్రాన్ని కోసిగి మండల తహసిల్దార్ వేణుగోపాల్ గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు ఎఫ్ సి బారాని లుసమ్మ వరలక్ష్మి సుజాత మండలంలోని అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొనడం జరిగింది



## మెడికల్ పీజీ ( నీట్ పీజీ 2025 ) లో ఉత్తమ ర్యాంకు సాధించిన డాక్టర్ కూరం హిమ సుస్మిత

**జమ్మలమడుగు ఆగస్టు 21 పల్లె వెలుగు** జమ్మలమడుగుకు చెందిన శ్రీ వెంకట సాయి ఫ్యూయల్స్ ( పెద్ద పసుపుల బైపాస్ రోడ్ ) ఓనర్ కూరం ప్రభాకరరెడ్డి , తల్లి కూరం సౌజన్య దంపతుల కూతురు డాక్టర్ హిమ సుస్మిత మెడికల్ పీజీ ఎంట్రన్స్ లో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల బంధువులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈమె ఫారీన్ లో చదివి ఇండియా వచ్చి ఎఫ్ఎంజి ఎక్సమ్ లో తెలంగాణలో స్టేట్ టాప్ మూడవ ర్యాంకు సాధించి, సిద్దిపేట ప్రభుత్వ కాలేజీలో ఎంబిబిఎస్ హౌస్ సర్జన్ చేసి, మెడికల్ ఫీజి లో సత్తా చాటారు. ఈమె గైనకాలజిస్ట్ చేసి ఎంతో మంది పేదలకు సేవ చేయాలనుకున్న కళ నెరవేరింది అన్నారు .



# పచ్చదనం పెంపునకు ప్రజలందరూ సహకరించాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి**
**ప్రకృతి ప్రేమికులకు ఉచితంగా మొక్కల పంపిణీ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో . కర్నూలు నగరంలో విస్తృత హరితీకరణ కార్యక్రమం భాగంగా వేలాది మొక్కలను నాటుతున్నామని, దీనికి ప్రక ృతి ప్రేమికులు, స్వఛ్ఛంద సంస్థల సహకరించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నగరాన్ని పచ్చగా తీర్చిదిద్దేందుకు ప్రతి వాడ, ప్రతి కాలనీ, ప్రతి సంస్థ నుంచి చురుకైన భాగస్వామ్యం అవసరం ఉందన్నారు. జూన్ మాసం నుండి పదివేల మొక్కలు నాటినట్లు వెల్లడించారు. అశోక్ నగర్ పంప్‌హౌస్ నందు కానుగ, సితాఫల్, బాదం, వేప, రెయిన్ ట్రీ, తదితర మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రక ృతి ప్రేమికులు, స్వఛ్ఛంద సంస్థలు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, మైదానాల్లో సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. మొక్క నాటడం మొదటి అడుగు మాత్రమే, దానికి గాను రోజువారీగా నీరు పోయడం, కంచె వేయడం, పశువుల నుంచి రక్షణ, ప్లాస్టిక్/చెత్త పడకుండా చూడడం వంటి సంరక్షణే అసలు ఫలితం ఇస్తుందన్నారు. ప్రతి ఇంటి ముందు, ప్రతి దుకాణం వద్ద, ప్రతి కార్యాలయం, ఎక్కడ మొక్క నాటితే అక్కడ బాధ్యత గల 'ప్లాంట్ గార్డియన్'గా ఒకరు ముందుకు రావాలని సూచించారు. మొక్క బ్రతికితేనే నగరం ఊపిరి పీలుస్తుందని పేర్కొన్నారు.

**ప్రజలకు కమిషనర్ సూచనలు:-** 1. ప్రతీ మొక్కకు రోజుకు కనీసం 5%--%10 లీటర్లు నీరు పోయాలి (ఉదయం/సాయంత్రం). 2. చుట్టూ చిన్న కంచె లేదా గార్డ్ ఏర్పాటు చేస్తున్నాం. మట్టి ఎత్తుగా మాడ్లా చేసి మూలాలకు తడి నిల్వ ఉండేలా చూడండి. 3. వారం వారానికి ఒకసారి మొక్క చుట్టూ కలుపు తీసి శుభ్రం చేయండిబీ ప్లాస్టిక్, చెత్త వేయకుండా ఆపండి. 4. కాలనీ స్థాయిలో వాట్సాప్/సాధన గ్రూప్ ఏర్పాటుచేసి 'మొక్క%--%సంరక్షకుడు' (%ూశ్రీఖత్ +ఖుతీఎఖుఅ%)లను నామినేట్ చేయండి. 5. పౌరులు తీసిన సంరక్షణ ఫోటోలు, సమస్యలు, సూచనలు కింద ఇచ్చిన హెల్ప్‌లైన్ పంపండి.

**ప్రత్యేక డ్రైవ్‌లు:** పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ/ప్రైవేటు కార్యాలయాలు, మార్కెట్లు స్వఛ్ఛందంగా కాలనీల్లో వారాంత హరిత సేవా కార్యక్రమాలు చేపట్టాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ నీటి ట్యాంకర్లు అవసరమైన చోట్ల షెడ్యూల్ ప్రకారం సహాయం అందిస్తాయి. (అభ్యర్థనపై). కార్పొరేట్, స్వఛ్ఛంద సంస్థలతో దత్తత పద్ధతిలో సంరక్షణ చేసుకోవాలి.



**హెల్ప్‌లైన్ ఫిర్యాదు:** వాట్సాప్/ఫోటో అప్‌డేట్: 7422992299 మన నగరాన్ని బాధ్యతగా ప్రతి మొక్కను మన పిల్లల భవిష్యత్‌గా భావించి కాపాడుకుందాం. కర్నూలు మరింత పచ్చగా, శుభ్రంగా, చల్లగా మారేందుకు ప్రతి పౌరుడి భాగస్వామ్యం కీలకం.

## పాత విధానంలోనే డీఎస్సీ మెరిట్ లిస్ట్ కొనసాగించాలి

**డీఎస్సీ నియామకాలలో పరదర్శకత పాటించాలి,**
**తక్షణమే డీఎస్సీ మెరిట్ లిస్ట్ విడుదల చేయాలి**
**అఖిల భారత విద్యార్థి సమాఖ్య,, ఏఐఎస్ఎఫ్ డిమాండ్**



ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. ఈరేష్ మాట్లాడుతూ డీఎస్సీ అభ్యర్థులను గందరగోళం చేసే విధంగా విద్యాశాఖ అధికారుల తీరు ఉందని అన్నారు. ముందు జిల్లాల వారీగా మొత్తం డీఎస్సీ అభ్యర్థుల మెరిట్ లిస్ట్ మరియు వారి ర్యాంక్స్ విడుదల చేసిన తర్వాతే సెలెక్ట్ లిస్ట్ విడుదల చేయాలని అన్నారు కేవలం 16,347 పోస్టుల సంఖ్యకు సమానమైన అభ్యర్థుల మెరిట్ లిస్ట్ మాత్రమే విడుదలకు ప్రభుత్వం సిద్ధం కావడం తీవ్ర అభ్యంతరకరం దీని వల్ల నిరుద్యోగులకు తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీన్ని వల్ల జిల్లాల్లో కటాఫ్ మార్కులు ఎవరికి ఎన్ని వచ్చాయో అర్థం కావు,అదీ కాక 1:1 నిష్పత్తిలో సెలెక్ట్ చేయడం అనేది చాలా దారుణం. గతంలో ఏ డిఎస్సీకి లేని విధంగా ఈ డీఎస్సీకి నిబంధనలు సరికాదని,దీన్ని వల్ల చాలా లోటుపాట్లు చోటు చేసుకునే అవకాశం ఉంది అన్నారు చివరికి పోస్టులు అమ్ముకోవడానికే ఈ రకంగా ప్రభుత్వం చేస్తుందా? అనే అనుమానం మెజారిటీ అభ్యర్థుల్లో నెలకొంది తక్షణమే విద్యాశాఖ మంత్రి స్పందించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు

# పతాక స్థాయికి చేరిన రెడ్ బుక్ రాజ్యాంగం

## అధికారులపై దాడులు చేస్తున్న మంత్రులు,ఎమ్మెల్యేలు

పాణ్యం, ఆగస్టు 21, పల్లె వెలుగు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ పతాకస్థాయికి చేరిందని, 15నెలల పాలనలో వ్యవస్థలన్నింటినీ చంద్రబాబు తన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో సర్వనాశనం చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రం గల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు గురువారం మాజీ ఎమ్మెల్యే కారసాని రాంభూపాల్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న ప్రతి ఒక్కరినీ అక్రమ అరెస్టులతో వేధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు బరితెగించి అవినీతి, దౌర్జన్యాలు, చేస్తూ దాడులకు తెగబడుతున్నారన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అటవీ అధికారులను కిడ్నాప్ చేసి వాహనంలో బంధించి తీవ్రంగా దాడి చేయడం చాలా బాధాకరం. అవినీతికి సహకరించని అధికారులను కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు బదిలీ చేస్తున్నారన్నారు. అవినీతి కి సహకరించని అధికారులపై మంత్రి అచ్చెన్నాయుడు రెడ్ బుక్ ప్రయోగిస్తున్నారు. మంత్రి వేధింపులు తట్టుకోలేక అధికారులు సెలవుపై వెళు_న్నారు. నేరాలకు పాల్పడిన రౌడీ షీటర్ శ్రీకాంత్ కు పెరోల్ ఇప్పించి, టిడిపి నేతలు శ్రీకాంత్ నేర కార్యకలాపాలకు సహకరిస్తున్నారని విమర్శించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ సౌమ్యను,వాణి ని వేధిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్, నసీర్ అహ్మద్ లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతు భరోసా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉండేదని, కూటమి ప్రభుత్వం యూరియా



కొరత స ృష్టిస్తూ, రైతులను అన్ని రకాలుగా మోసం చేస్తున్నారన్నారు. యూరియా తమ పార్టీ నాయకులకే అందుతుందని వాపోయారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,చందమామ బాబు,సుమంత్ రెడ్డి,సద్దల చంద్రశేఖర్ రెడ్డి,వీరయ్య స్వామి,శ్రీనాథ్ రెడ్డి, శ్రీనివాస నాయక్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు గతంలో ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి సిఐటియు కార్యదర్శి భాస్కర్



పాణ్యం, ఆగస్టు21, పల్లె వెలుగు: రాష్ట్రంలోని అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలా చేయలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని సిఐటియు మండల కార్యదర్శి భాస్కర్ అన్నారు. మండలంలో అంగన్వాడీలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ర్యాలీగా తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్లి, కార్యాలయం బయట బైఠాయించి నినాదాలు ఇస్తూ, అంగన్వాడీల కోరికలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భాస్కర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు రకరకాల యాప్ లు లేకుండా, ఓకే యాప్ ను తెస్తామని చెప్పారని అలాగే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రిటైర్డ్ బెనిఫిట్స్ అమలు చేస్తామని చెప్పారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫేస్ యాప్ అని అలాగే ఎఫ్ ఆర్ ఎస్ అని రకరకాల యాప్ లో తీసుకురావడం వలన అంగన్వాడీలకు చాలా ఇబ్బందికరంగా ఉంది యువగలం పాదయాత్ర సందర్బంగా నారా లోకేష్ అంగన్వాడి వేతనాలు పెంచుతామని చెప్పారు. కానీ రెండు సంవత్సర కాలం గడుస్తున్నా ఆ ఊసే లేదు. అర్హులైన అంగన్వాడీలకు ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల నాయకులు వెంకటమ్మ ,మా బున్నీసా, మరియమ్మ ,స్వరూప ,వసంత అన్ని గ్రామాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతాన ప్రాప్తి కొరకు వివాహితులకు గోధుమలతో ఒడిబియ్యం కార్యక్రమం



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఆయుష్ యోగ మహిళా విభాగం ఆధ్వర్యంలో శ్రావణమాసం గురువారం వివాహితులైన సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి కొరకు గోధుమలతో ఒడి బియ్యం కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్బంగా నిర్వాహకురాలు కండే సులోచన మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత జయంతి వేడుకల సందర్బంగా ఈరోజు ఆయుష్ యోగా కేంద్రం నందు గోధుమలతో ఒడి బియ్యం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 19 మంది వివాహిత మహిళలు పాల్గొన్నారు. వారికి యోగ సభ్యులు సాంప్రదాయ బద్ధంగా గోధుమలు, కొబ్బరి గిన్నెలు, పసుపు కొమ్ములు, గాజులు, చిన్ని క ృష?ని చిత్రపటం అన్ని సమకూర్చి పట్టుచీరలలో వారికి సంతాన ప్రాప్తి కలగాలని ఆశీర్వదిస్తూ సత్య సాయి బాబా వారి అష్టోత్రములు నిర్వహించి పుట్టింటి వారు ఏ విధంగా తమ సొంత బిడ్డలకు వారి క్షేమము కోరి సంతానము సౌభాగ్యము కలగాలని ఆశీర్వదిస్తున్నట్లుగా వేడుకను ఘనంగా నిర్వహించి, సుమారు 100 మంది పైగా మహిళా మణులు హాజరుకాగా వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం భోజనంలు ఏర్పాటు చేసి ఆగస్టు 15 రక్త దానం చేసిన వారికి కూడా ఈ సందర్బంగా మొమెంటులు తో సత్కరించారు . ఈ సందర్బంగా ఆయుష్ యోగా సేవాసమితి నిర్వాహకులు ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ ప్రతినిత్యం అగ్నిహోత్రము, సత్సంగము భజనలు సంకీర్తనలు అష్టోత్తరములు నిర్వహిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్న పవిత్రమైన ఆయుష్యయోగ కేంద్రంలో మహిళలు ఇటువంటి బ ృహత్తరమైన కార్యక్రమం చేపట్టినందుకు వారిని అభినందిస్తూ ఒడిబియ్యం స్వీకరించిన వారికి మరలా వచ్చే శ్రావణమాసం లోపు చక్కటి సంపూర? ఆరోగ్యవంతమైన



సంతానం కలగాలని కోరారు. అలాగే గత 20 సంవత్సరముల పైబడి నుండి ఆయుష్ యోగా సేవాసమితి నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాలను ప్రజల ద ృష్టికి తీసుకెళ్లి సంస్థపై సదాభిప్రాయం కలుగునట్లుగా నిస్వార్థంగా వారి కర్తవ్యం బాధ్యతను ఎటువంటి లాభా పేక్ష లేకుండా సేవలు అందిస్తున్న కొందరు పత్రికా విలేకరులకు చిరు సత్కారం చేయడం అయినదని తెలిపారు. ఈ కార్యక్రమం నందు అపర? శాంతి వాని వసుమతి సరస్వతి మరియు ఆనంద్ గురూజీ దంపతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ తహసిల్దార్ కు వినతి



బండి బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 21: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు గురువారం బండి ఆత్మకూరు తాసిల్దార్ పద్మావతమ్మకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా అంగన్వాడీల వేతనాలు పెంచాలని అసోసియేషన్ నాయకురాలు రమణమ్మ, వసంత, ఆనందమ్మ, కోరారు. గత ఐదేళ్లుగా అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని గత ప్రభుత్వం హయాంలో 42 రోజులు సమ్మె సమయంలో కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ఒకవైపు సెల్ ఫోన్లు పనిచేయక మరోవైపు సిగ్నల్స్ రాక అంగన్వాడి సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు పనిభారం కూడా తగ్గించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలోని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన మార్గదర్శక సూత్రాలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సునీత,రేష్మ,లక్ష్మీ, రుక్సానా, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి.




## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధం.

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 21 కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని దేశవ్యాప్త పిలుపుమేరకు పత్తికొండలో ఈరోజు సాయింత్రం అంగన్వాడి టీచర్స్ మరియు ఆయాలు స్థానిక చదువుల రామయ్యా భవన్ నుండి ప్రదర్శనగా బయలుదేరి అంబెడ్కర్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించి అనంతరం సిడిపిఓ వినతిపత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని వుద్దేశించి ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ క ృష?య్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ పత్తికొండ ప్రాజెక్ట్ కార్యదర్శి కాంతమ్మలు మాట్లాడుతూ అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి ఎఫ్ ఆర్ ఎస్ లను రద్దుచేయాలి మినీ జీవోల ఇవ్వాలి ప్రధానమంత్రి మాత ృ వందన యెజన పథకంపని చేయలేమని మెదలగు డిమాండ్స్ పరిష్కారం కొరకు దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో చేయడం జరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు. వేతనాల పెంపు ఉద్యోగ భద్రత ఈఎస్ఐ పీఎఫ్ గ్రాజియా డ్యూటీ ఇన్సూరెన్స్ అలాంటి సౌకర్యాలు కల్పించకుండా రోజురోజుకు పని భారం పెంచుతూ దేశవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లందరినీ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. 42 రోజులు చరిత్రత్మక సమ్మె సందర్బంగా 2024 జూలైలో వేతనాలు పెంచుతామని ఇచ్చారు. అయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదు. అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు, ట్రాకర్, బాల సంజీవిని యాప్ అమలుకు సపోర్ట్ చేయడం లేదు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు సరుకుల అన్ని ఒక్కసారిగా రావడం లేదు నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్ధిదారులందరూ ఇబ్బంది పడుతున్నారు. ఈ సంవత్సరం జూలై నెల నుండి కేంద్ర ప్రభుత్వం పోర్షన్ ట్రాకర్ యాప్ లో మరియు బాల సంజీవిని యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ కంపల్సరి అని పనిచేయని 2 జిబి మొబైల్స్ లలో తీవ్ర ఒత్తిడికి రాత్రింబవలు చేసి రాష్ట్రంలో అంగన్వాడి టీచర్లందరం తీవ్ర అనారోగ్యాలకు గురయ్యాము. మా సమస్యలు పరిష్కారం కానందున ఆగస్టు 4వ తేదీన మొబైల్ అన్నీ ఐసిడిఎస్ ఆఫీసు లో రిటర్న్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. యాపులు కలిసి ఒక యాప్ గా మార్పు చేయాలని ఎఫ్ ఆర్ ఎస్ ఇన్ ,అవుట్ రద్దు చేయాలని సెంటర్ నిర్వాహణకు ట్యాబుల్ ఇవ్వాలని 5 జి నెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి పథకం ని కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి గ్రాజు డ్యూటీ జీవోలో మార్పులు చేయాలని హెల్పర్లు ప్రమోషన్లకు గైడెన్స్ రూపొందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోరుతున్నామన్నారు.

**మా యొక్క డిమాండ్స్** (1)తక్షణమే వేతనాలు పెంచాలని ,గ్రాడ్యుటీ 1972 ఆక్ట్ ప్రకారం ఇవ్వాలి. (2)పని భారం తగ్గించి ,యాప్స్ సవరించి ఒకే యాప్స్ గా పెట్టాలి. (3)క్యాప్చర్ ఫోటోతో పెట్టాలని ,అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యమైన సరుకులు సెంటర్స్ కు చేర్చాలని మెను రేట్లు పెంచాలి . (4)ప్రతి నెల గౌరవ వేతనాలు, బిల్లులు 5వ తేదీ లోపు చెల్లించాలి. పై డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని సిడిపిఓ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు జి. నెట్టేకంటయ్య ఎం. రంగన్న ఏఐటీయూసీ తాలూకా డిప్యూటీ కార్యదర్శి జి గుండు బాషా అంగన్వాడి వర్కర్స్ సుగుణమ్మ ,ఈరమ్మ, తిరుపతమ్మ ,భారతి ,వీరమ్మ ఉమాదేవి, మహేశ్వరి రామలక్ష్మి, స్వర?లత ఏఐవైఎఫ్, ఏఐకేఎస్ నాయకులు ఉపేంద్ర,పెద్దయ్య, సిద్దు,ఆటో చంద్ర తదితరులు పాల్గొన్నారు.




## వినాయక చవితి పండగ సందర్భంగా గడివేముల పోలీస్ వారి సూచనలు...




గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండల పరిధిలో ఉన్న గ్రామాలలో వినాయక పండగ ఏర్పాట్ల గురించి జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు విగ్రహం ఏర్పాటుకు ప్రతి ఒక్కరు కచ్చితంగా పోలీస్ డిపార్ట్మెంట్ అనుమతి పొందిన వారు ఏర్పాటు చేసిన లింకు ద్వారా క్యూఆర్ కోడ్ను పొంది విగ్రహ మండపాల వద్ద క్యూఆర్ కోడ్ అతికించుకోవాలి. విగ్రహం ఏర్పాటు చేసినప్పటి నుండి విగ్రహం నిమర్జనం వరకు ఆర్గనైజర్లదే పూర్తి బాధ్యత. వినాయక నిమర్జనం ప్రతి గ్రామంలో మూడు రోజులలో నిమజ్జనం పూర్తి చేయాలి. పండగ మరియు నిమజ్జనం సమయంలో విగ్రహాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే లకు అనుమతి లేదు కేవలం సాంప్రదాయ వాయిద్యాలు అనుమతించబడును. వినాయక మండపాల వద్ద ఫైర్, ఎలక్ట్రికల్ భద్రతా చర్యలు తప్పనిసరి. వినాయక మండపాల వద్ద రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. విగ్రహం వద్ద అశ్లీల, రికార్డింగ్ డాన్సులు నిర్వహించకూడదు. నిమజ్జనం రోజు మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొన రాదు. నిమజ్జనం వద్దకు పిల్లలను,వ ృద్ధులను అనుమతించరాదు. నిమజ్జనం రోజు రాత్రి చీకటి పడే లోపు నిమజ్జనం పూర్తి చేయడానికి సహకరించాలి. పండగ సందర్బంగా గాని, ఊరేగింపులో గాని ప్రజలు మరియు భక్తులు పోలీసు వారికి సహకరించి వారి సూచనలు పాటించాలి. పండుగ సందర్బంగా ఇలాంటి అల్లర్లు, గొడవలు చేసిన అలాంటి తగు చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు..

## అడిషనల్ కలెక్టర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్**

ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 21 ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ కి పుష్ప గుచ్చము అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ జీ ని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం సి ఎస్ రామ్ పతి మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ జిల్లా సీనియర్ రైస్ మిల్లర్లు గోపు వాసుదేవరెడ్డి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో నాల్గవ విడత ప్రతిష్టాత్మకం గా

# “ మొబైల్ రికవరీ మేళా ” కార్యక్రమం.

పల్లె వెలుగు నంద్యాల. నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో నాల్గవ విడత 508 సెల్ ఫోన్ లను రికవరీ చేసి భాదితులకు జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాటి విలువ సుమారు 83,82,000/-రూపాయలు ఉంటుందని అన్నారు.నంద్యాల జిల్లాలో మొదటిసారి 27-04-2023 తేదిన 847 సెల్ ఫోన్ లు వాటి విలువ 1,52,98,029/- రూపాయలు , రెండవ సారి 08-10-2023 తేదీన 510 సెల్ ఫోన్ లు వాటి విలువ 86,57,000/- రూపాయలు, మూడవసారి 27-09-2024 తేదీన 1066 సెల్ ఫోన్ లు రికవరీ చేయడం జరిగిందని , వాటి విలువ సుమారు 2,43,10,400/- రూపాయలు అని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 2934 మొబైల్ లను రికవరీ చేయడం జరిగినది మొత్తం వాటి విలువ 5,66,47,429/- రూపాయలు అన్నారు . మొబైల్ ఫోన్ లు పోగొట్టుకున్నవి రికవరీ చేసి ఇవ్వడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ గౌరవ డిజిపి హరీష్ కుమార్ గుప్త ఆదేశాలమేరకు మరియు కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ ఐపిఎస్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ ఆద్వర్యంలో మొబైల్ రికవరీచేయడం జరిగింది. ఈ మొబైల్ లను వివిద రాష్ట్రలనుండి అనగా మహారాష్ట్ర, తమిళనాడు ,కరా?టక, గోవా , తెలంగాణా మొదలగు రాష్ట్రాల నుండి మరియు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్టణం, తూర్పుగోదావరి, నెల్లూరు, గుంటూరు, కర్నూలు, కడప, అనంతపురం మొదలగు జిల్లాల నుండి మరియు నంద్యాల జిల్లాలో వివిద ప్రాంతాల నుండి జిల్లా ఎస్పీ ఆదేశాలను సైబర్ ఇన్స్పెక్టర్ వంశీధర్ వారి సిబ్బంది మొత్తం 508 మొబైల్ ఫోన్ లు రికవరీ చేయడం జరిగింది.వీటి విలువ సుమారు 83,82,000/- రూపాయలు ఉందని అన్నారు. జిల్లాలోనే అతి తక్కువ సమయంలోనే వివిధ రాష్ట్రాల నుండి రికవరీ చేసిన 508 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు.




నంద్యాల జిల్లా పోలీసులు ముందు రోజే ఫోన్ల ను అందజేసేందుకు బాధితులకు సమాచారం అందించి నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంకు పిలిపించి బాధితులకు సెల్ ఫోన్లను అందజేశారు.మరికొన్ని మొబైల్ ఫోన్లను వారి వారి డిఎస్పి ఆఫీసులకు పంపించి బాధితులకు అందజేయాలని ఆదేశించారు.ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మిడియాతో మాట్లాడారు. ఇటీవల కాలంలో మొబైల్ మన జీవితంలో ఒక భాగమైందన్నారు. మొబైల్ లలో ప్రతి ఒక్కరూ వారి కుటుంబ మరియు వ్యాపార ఉద్యోగ సమాచారాలను ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడానికి ప్రస్తుతం బాగా వినియోగిస్తామన్నారు అలాగే వ్యక్తి గత సమాచారం , బ్యాంకింగ్ సమాచారం మొదలగున్నవి ఆ మొబైల్ లలో ఉంటాయి కాబట్టి మొబైల్ ని జాగ్రత్త గా ఉంచుకోవాలి అని సూచించడం జరిగినది. జిల్లా వ్యాప్తంగా పలు కారణాలతో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న భాదితులు ఇచ్చిన వివరాలను బట్టి 508 ఫోన్లు రికవరీ చేశామన్నారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న, చోరి అయిన వాటి పరిష్కారం పై నంద్యాల జిల్లా పోలీసులు ప్రత్యేక ద ృష్టి పెట్టారన్నారు. నంద్యాల జిల్లాలో మొబైల్ పోగొట్టు కున్నా వ్యక్తి ముందుగా 9121101107 అనే నంబర్ వాట్స్ యాప్ కు హెచ్ ఏ ఐ అని మెసేజ్ చేసినట్లైతే ఒక లింక్ ని మీరు రిసీవ్ చేసుకుంటారు. ఈ లింక్ ను క్లిక్ చేసి ఈ క్రింది వివరాలను మీ పేరు, మీ జిల్లా , మీ పోలీస్ స్టేషన్ పరిధి , మీ మొబైల్ పోగొట్టుకున్న స్థలము , మీ మొబైలు కు సంబంధించిన ఐ ఎం ఈ ఐ-1, ఐ ఎం ఈ ఐ- 2 వివరాలు మీరు ప్రస్తుతం ఉపయోగిస్తున్న మొబైలు నంబర్ / మొబైలు పోయినప్పుడు సదరు మొబైల్ నందు మీరు వాడినా మొబైల్ నెంబర్ కాంటాక్ట్ వివరాలు సబ్మిట్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క మొబైల్ వినియోగదారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ గురించి విదిగా తెలుసుకొని దానిలో కూడా ఫిర్యాదు చేసిన కూడా పోలీస్ వారు మీ మొబైలు ను మీకు తిరిగి తెప్పించి ఇవ్వగలరని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సమస్యలపై పోరాటం.

## ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరాటే మభాష.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల నబినగర్ లో సమస్యలపై ముస్లిం హక్కుల పోరాట సమితి కర్నూలు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కారటే మాబాషా పర్యటించారు. నబినగర్ లో రోడ్డు సమస్య తో సతమతం అవుతున్న అక్కడి ప్రజలు ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాలయం లో చర్చించి నబినగర్ వాసుల సమస్య ను అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్లి త్వరగా సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తాం అని ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకుడు కరాటే మాబాష ప్రజలకు హామీ ఇచ్చారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ ఆగస్టు 21 పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందరరేగా గురువారం నాడు అమరావతిలో సీఎం కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎం చంద్రబాబు నాయుడు ని కలిశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని రోడ్లు డ్రైనేజీలకు సంబంధించిన పలు అభివ ృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీఎంకును ఆమె కోరారు. వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆమె కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని ఆమెతెలిపారు.

# వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు

# ఈ క్రింది నియమాలు తప్పనిసరిగా పాటించాలి.

## నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్.



పల్లె వెలుగు నంద్యాల. వినాయక చవితి సందరరేగా మండపం వద్ద పాటించవలసిన నియమ నిబంధనలు మరియు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు జిల్లా ఎస్పీ తెలిపారు.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా వినాయక ఉత్సవ కమిటీల వారు పోలీస్ వారి యొక్క అనుమతి ల కొరకు రుసుము లేని సింగిల్ విండో విధానం ద్వారా చేసి మీ యొక్క ఫోన్ నెంబర్ ఎంటర్ చేసి ఓటిపి ద్వారా లాగిన్ అయ్యి వారికి అప్లికేషన్ కొరకు అందులో ఉన్న కాలమ్స్ ను పూర్తి చేసి సబ్మిట్ చేయాలని తెలిపారు. అనంతరం మీరు పోలీస్ వారు వెరిఫై క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకొని మండపాలు వద్ద అతికించాలని. క్యూఆర్ కోడ్ డౌన్లోడ్ చేసుకొని సంబందిత పోలీసు స్టేషన్ లో మీ వివరాలు అందజేయాలని సూచించారు.

27.09.25 న వినాయక చవితి పర్వదినాన్ని పురష్కరించుకుని జిల్లాలో పందిళ్ళు/ మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది ఈ క్రింద తెలిపిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించి ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. వినాయక “విగ్రహ ప్రతిష‘ పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్ లలో తెలిపి, వారి గుర్తింపు కార్డు నకలు కాపీలు పోలీస్ వారికి చూపించి అనుమతి పొందవలెను అని తెలిపారు.ప్రైవేట్ లేదా పంచాయతీ/మున్సిపాలిటీ కి సంబంధించిన స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రవేటు స్థలమైతే స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ లేదా మున్సిపాలిటీ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.ఫైర్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని , వారు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా వినాయక చవితి పందిళ్ళు / మండపాలు వద్ద ఇసుక మరియు నీళ్ళను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాలలో దీపారాధనల వలన అగ్నిప్రమాదాలు జరుగకుండా మరియు విద్యుత్ వైర్లను మరియు ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలోనూ ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్ ఉండేలా జాగ్రత్తగా చేయించుకోవాలని అన్నారు.విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని కోరారు.లౌడ్ స్పీకర్లను సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మరియు రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి స్పీకర్లను ఎట్టిపరిస్థితులలోను ఉపయోగించరాదు అన్నారు. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను.రాత్రి సమయాలలో పందిళ్ళు/మండపాలు లో డబ్బులు, బంగారం లాంటి విలువైన వస్తువులు ఉంచరాదు. వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని ,పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది ప్రజలకు కలిగించరాదు.ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా ఎక్కువ శబ్ధము వచ్చే వాయిద్యాలు అనగా డి.జే.లు, మందుగుండు సామాగ్రిని పేల్చడం మొదలుగునవి చేయరాదు.వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క పరిస్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే బండిని మరియు లైసెన్స్ ఉన్న మరియు అనుభవం ఉన్న డ్రైవర్లను ఉపయోగించండి.నిమజ్జనానికి వెళ్లే వాహనం పై మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు మరియు మైనర్ లు ఉండరాదు.ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు ఉత్సవ నిర్వాహకులు చూసుకోవాలి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుంది. పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించడం జరిగింది.కావున వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుంది. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే సంబంధిత పోలీస్ అధికారులకు తెలియపరచాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ప్రజలకు సూచించారు.

# కోసిగిలో చోరీ



పల్లె వెలుగు-కోసిగి. స్థానిక తొమ్మిదో వార్డులోని దుర్గా నగర్ లో నివాసముంటున్న తుప్పల.భీమయ్య ఇంటిలో గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో దొంగతనం జరిగినట్లు బాధితుడు పోలీసులకు తెలిపాడు. బాధితులు తెలిపిన వివరాల మేరకు తను ఉదయం 9 గంటలకు రైల్వే డ్యూటీ కి వెళ్లడం జరిగిందని , తన భార్య 12 గంటల సమయంలో కోసిగి గ్రామం పక్కనే ఉన్న పెళ్లికి వెళ్లి తిరిగి ప్రయాణంలో మూడు గంటలకు ఇంటికి చేరుకుందన్నారు. ఈ మధ్యకాలంలో తన ఇంటిలో ఉన్న కిటికీలో నుంచి దూరి బీరువాలో ఉన్న ఐదు తులాల బంగారం , 60 తులాల వెండి , పదివేల రూపాయల నగదు దొంగిలించుకుని వెళ్లినట్లు బాధితుడు పోలీసులకు తెలిపాడు. సంఘటన స్థలానికి పోలీసులు వచ్చి తనిఖీ చేశారు.దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం



పల్లె వెలుగు-కోసిగి. మండల పరిధిలోని ఐరన్గల్ గ్రామ సమీపాన ఉన్న రైల్వే గేటు వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేస్తామని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. గురువారం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు అధ్యక్షతన , తసశీల్దార్ వేణుగోపాల్ , టిడిపి నాయకులు ముత్తురెడ్డి ఆధ్వర్యంలో రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల్లో భాగంగా నష్టపోయిన రైతులతో మాట్లాడారు. 16 మంది రైతులకు గాను నాలుగు ఎకరాల 99 సెంట్లు( 4.99) ల భూమి ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల్లో పోవడంతో ప్రభుత్వంతో మాట్లాడి వారికి రావాల్సిన నష్టపరిహాన్ని త్వరలో అందజేస్తామన్నారు. అదేవిధంగా మండలంలో ఇప్పటికి 14 గ్రామాలు భూ సర్వే పూర్తి కావడం జరిగిందని , మిగిలిన గ్రామాల్లో కూడా త్వర త్వరిగతన భూ సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో ఇచ్చిన పాసుబుక్కులకు బదులు కొత్తగా కూటమి ప్రభుత్వం రాజముద్రతో ప్రవేశపెట్టిన పట్టాదారు పాసుబుక్కులను ఆయా గ్రామాల రైతులకు పంపిణీ చేయాలన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయం ను సందర్శించి పక్కనే ఉన్న గోడౌన్ తనిఖీ చేశారు. వెంటనే రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియాను పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు వీఆర్వోలు , వీఆర్ఏలు , రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

## మాస్టర్ పబ్లిక్ స్కూల్లో జ్ఞాన నేత్ర అందుల స్వచ్ఛంద సేవా సంస్థ నెల్లూరు వారి ఆధ్వర్యంలో సంగీత విభావరి.




పల్లె వెలుగు నంద్యాల. నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన జ్ఞాననేత్ర అంధుల స్వఛరేద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్లో సంగీత విభావరి ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హలిమ తెలిపారు . ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ శ్రీనివాస్ కళాకారులు జయ లక్ష్మి కిరణ్ వాసు తమ అదుతే గాత్రముతో సంగీతముతో అందరినీ అలరించారు . ఈ సందరరేగా కళాకారులను అందర్నీ స్కూలు మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. స్కూల్ కరెస్పాండెంట్ హలీమా , డైరెక్టర్ దస్తగిరి మాట్లాడుతూ అందత్వం అనేది శారీరక లోపమే తప్ప ప్రతిభకు అడ్డు కాదని వీళ్ళు సమాజానికి నేర్పించారని చిన్నచిన్న లోపాలతో భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్న ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు వీరి ద్వారా సూర్తే పొందాలని తెలిపారు.




# షుగర్, థైరాయిడ్, బీపీ: వాటి జాగ్రత్తలు

# డాక్టర్ మహేష్ నాయుడు జనరల్ ఫిజీషియన్




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో షుగర్, థైరాయిడ్, బీపీ: ఈ ఆధునిక వ్యాధులపై జనరల్ ఫిజీషియన్ పోరాటం మారుతున్న జీవనశైలి కారణంగా నేటి సమాజంలో అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్), మరియు థైరాయిడ్ సమస్యలు సర్వసాధారణంగా మారాయి. ఈ వ్యాధులు ఒక్కసారి వచ్చాయంటే, జీవితాంతం జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంటుంది. ఇలాంటి దీరకాలిక వ్యాధులను నియంత్రించడంలో జనరల్ ఫిజీషియన్ పాత్ర ఎంతో కీలకం. వారు ఈ వ్యాధులను కేవలం ఒక జబ్బులా కాకుండా, మొత్తం శరీర ఆరోగ్యంపై చూపించే ప్రభావం గురించి అవగాహన కల్పిస్తారు. షుగర్ (మధుమేహం) మరియు జనరల్ ఫిజీషియన్ పాత్ర: **సమగ్ర చికిత్స:** జనరల్ ఫిజీషియన్ కేవలం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి మందులు ఇవ్వడమే కాకుండా, ఈ వ్యాధి వల్ల భవిష్యత్తులో వచ్చే సమస్యలైన కంటి చూపు తగ్గడం, కిడ్నీ సమస్యలు, నరాల బలహీనత వంటి వాటిపై కూడా రోగులకు అవగాహన కల్పిస్తారు. **జీవనశైలి మార్పులు:** ఆహార నియమాలు, వ్యాయామం, మరియు ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలో సూచనలు ఇస్తారు. **రెగ్యులర్ చెకప్‌లు:** మందుల మోతాదును సర్దుబాటు చేయడానికి, మరియు షుగర్ స్థాయిలు అదుపులో ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి క్రమం తప్పకుండా చెకప్‌లు చేయించుకోవాలని సూచిస్తారు. **థైరాయిడ్ సమస్యలు మరియు ఫిజీషియన్ పాత్ర:** నిర్ధారణ మరియు చికిత్స: థైరాయిడ్ హార్మోన్ల హెచ్చుతగ్గులు (హైపోథైరాయిడిజం లేదా హైపర్‌థైరాయిడిజం) వలన కలిగే లక్షణాలను గుర్తించి, సరైన రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారు.

**మందుల నిర్వహణ:** రోగి పరిస్థితిని బట్టి థైరాయిడ్ మందుల మోతాదును నిర?యిస్తారు మరియు వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తారు. **మరిన్ని సలహాలు:** థైరాయిడ్ వల్ల కలిగే బరువు పెరగడం లేదా తగ్గడం వంటి సమస్యలపై ఆహార నియమాలను సలహా ఇస్తారు.

**రక్తపోటు (బీపీ) మరియు ఫిజీషియన్ పాత్ర:** బీపీ నియంత్రణ: అధిక రక్తపోటు గుండెపోటు మరియు పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు. జనరల్ ఫిజీషియన్ బీపీని అదుపులో ఉంచడానికి మందులు మరియు జీవనశైలి మార్పులను సూచిస్తారు. **ఉప్పు వినియోగం:** ఆహారంలో ఉప్పు తగ్గించడం, పొటాషియం ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవడం గురించి సలహా ఇస్తారు. **వారానికోసారి పరీక్ష:** ఇంట్లో బీపీని ఎలా చెక్ చేసుకోవాలో నేర్పిస్తారు, తద్వారా బీపీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించవచ్చు.

**సాధారణ జ్వరాలు మరియు ఫిజీషియన్ పాత్ర:** సాధారణంగా జ్వరాలు వచ్చినప్పుడు మనం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉంటాము. కానీ జ్వరం ఒక సాధారణ వ్యాధి లక్షణం మాత్రమే. దాని వెనుక డెంగ్యూ, టైఫాయిడ్, లేదా ఇతర ఇన్‌ఫెక్షన్లు ఉండవచ్చు. జనరల్ ఫిజీషియన్ జ్వరానికి సరైన కారణాన్ని గుర్తించి, చికిత్సను అందిస్తారు. **సరైన రోగ నిర్ధారణ:** జ్వరానికి కారణాన్ని తెలుసుకోవడానికి అవసరమైన రక్త పరీక్షలు సూచిస్తారు. **హోమ్ కేర్:** సరైన విశ్రాంతి, ఎక్కువ ద్రవాలు తీసుకోవడం, మరియు మందులను ఎలా ఉపయోగించాలో సలహా ఇస్తారు.

**ముగింపు:**

జనరల్ ఫిజీషియన్ కేవలం వ్యాధికి చికిత్స చేసేవారు మాత్రమే కాదు, వారు మొత్తం కుటుంబ ఆరోగ్యానికి ఒక గైడ్ లాంటి వారు. వారు ఈ దీరకాలిక వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ, సరైన అవగాహన, మరియు జీవనశైలి మార్పుల ద్వారా రోగులు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి సహాయం చేస్తారు.

# అంగన్వాడీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వేతనాలు పెంచాలి



**గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 21** ఈరోజు గూడూరు ఎమ్మార్వో కార్యాలయం నందు అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్మికులు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియుడివిజన్ కార్యదర్శిజే, మోహన్. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గూడూరు మండల నాయకురాళ్ళ **రత్నమ్మ,సునంద, చాంద్ బి,మాట్లాడుతూ** అంగన్వాడీల సమస్యలను మరియు వేతనాలు పరిష్కరించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014లో వేతనం పెంచిందని. రాష్ట్ర ప్రభుత్వం 2019లో వేతనం పెంచే రని అప్పటినుండి వేతనాలు పెంచకుండా అంగన్వాడీలకు కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉన్న ఎన్నికల ముందు అంగన్వాడీ సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నారు తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి లకు వేతనాలు పెంచకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. అంగన్వాడీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వేతనాలు పెంచాలని . ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో పాల్గొని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని,అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేశారని ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, వెంటనే చంద్రబాబు నాయుడు గారు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంగన్వాడీల యాప్ లన్నీ కలిపి ఒకే యాపుగా చేయాలని, ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలని, ప్రధానమంత్రి మాతృ వందనం పథకాన్ని అంగన్వాడీలకు అప్పగించరాదని, సెంటర్ నిర్వహణకు ఫైజీ నెట్ గల ట్యాబులను ఇవ్వాలని, అర్హులైన అంగన్వాడి టీచర్లకు సూపర్వైజర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలని, అర్హులైన ఆయాలకు టీచర్లుగా ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని, అదేవిధంగా గ్రాచుటీ జీవోలో మార్పులు చేసి అంగనవాడిలకు తగిన న్యాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. అనంతరం. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడి కార్మికులు రామాంజనమ్మ, ప్రేమమ్మ, చాంద్ బి, రామలక్ష్మి, వరలక్ష్మి, మేరీ, సులోచన, దస్తగిరి అమ్మ, రామేశ్వరమ్మ, అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు

## చెరువు నుంచి సాగునీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే



**సి బెలగల్ పల్లె వెలుగు ఆగస్టు 21** సి.బెళగల్ మండల పరిధిలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో స్థానిక చెరువు నుండి సాగు నీరు విడుదల చేసిన కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు నిన్నడముతో వరి నాట్ల సమయము కావడంతో రైతుల సమస్య దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేశామన్నారు ఈ చెరువు నుండి సుమారు 100 ఎకరాలకు నీరు అందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు అదే విధంగా వర్షాలు పుష్కలంగా కృషి మంచి పంటలు పండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్ పోల్కల్ అమర్.వడ్డే పెద్దలక్ష్మన్న.బాబు.అయ్యస్వామిజిక్రియభాష. ఐటిడిపి నల్ల రెడ్డి.స్వామి.వలి.అలీభాష. మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు మండలస్థాయి ప్రజలసమస్య పరిష్కార వేదిక



**సి బెళగల్ పల్లె వెలుగు ఆగస్టు 21** జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు సి.బెళగల్ మండలంలోని రెవెన్యూ కార్యాలయం పక్కన ఉన్న సచివాలయం నందు జాయింట్ కలెక్టర్ మరియు రెవెన్యూ విభాగ అధికారి సమక్షంలో నిర్వహించబడే మండల స్థాయి ప్రజా సమస్యల పరిష్కార ఫిర్యాదుల వేదిక నేడు సి.బెళగల్ మండలంలోని తాసిల్దార్ కార్యాలయం పక్కన సచివాలయం నందు నిర్వహిస్తున్నట్లు సి.బెళగల్ మండల తాసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు తాసిల్దార్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ బెలగల్ మండల ప్రజలు రైతులు పట్టాదారు పాసుబుక్కుల కొరకు ఆన్లైన్ అడంగల్ లో పేర్లు నమోదు కొరకు జాయింట్ ఎల్పీఎం సమస్యలు రేషన్ కార్డు సమస్యల కొరకు నేడు నిర్వహించబడు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు

# మహిళలకు ఉచిత బస్సుతో వైసీపీకి బుగులు






**వైయస్.జగన్ సీఎం చంద్రబాబు వయసు గురించి అవహేళనగా మాట్లాడుతున్నారు,,,**

**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం**

**స్త్రీ శక్తి ఉచిత బస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 21** సూపర్ సిక్స్ పథకాలు అమలు. మరోపక్క మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని చూసి వైసీపీ పార్టీకి బుగులు రేగుతుందని, ఆడబిడ్డల ఆశీర్వాదంతో సీఎం చంద్రబాబు మరింత అదుతేమైన పాలన అందిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ సీఎం జగన్ పిల్లి శాపాలు పెడుతున్నారని, సీఎం చంద్రబాబు వయసు గురించి మాట్లాడడం పై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలతో కలిసి ర్యాలీ చేపట్టారు. తేరు బజారు వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడారు. ప్రతి మహిళను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంలో మహిళలకు బలోపేతం చేస్తుందని, వారిని ఆర్థికంగా నిలపడమే లక్ష్యంతో ముందుకు పోతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే వైసిపి ప్రతి పనికి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. 4 వేలు, 6 వేలు, పెన్షన్ పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. వెరిఫికేషన్ లో అర్హత ఉన్న పెన్షన్లను మళ్లీ తిరిగి తీసుకుంటామని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మరుగుదొడ్లు నిర్మాణం చేపడతామని, కొత్తవారికి పెన్షన్లు అందించే కార్యక్రమాన్ని మొదలు పెడతామన్నారు. తల్లికి వందనం రానివారికి మళ్లీ వచ్చే విధంగా చేస్తామని, ప్రతి ఇంటికి తాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న సపరిపాలనతో ప్రతి వర్గం సంతోషంగా ఉందని, ఇది జీరి?ంచుకోలేక వైసీపీ ప్రజలకు మభ్యపెట్ట కార్యక్రమాలు చేస్తుందని అటువంటి కార్యక్రమాలను ప్రజలు ఎవరు నమ్మవద్దన్నారు. అనంతరం పీఎం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. అలాగే వయసు పైబడిన మహిళలకు సన్మానం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు, మహిళ నాయకులు, పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో మెరిసిన ఆణిముత్యం.డాక్టర్ కే తనూజ.



**గూడూరు పల్లె వెలుగు ఆగస్టు 21** ఇటీవల నిర్వహించిన నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో కర్నూల్ మెడికల్ కళాశాలకు చెందిన డాక్టర్ కుశినేని తనూజ ప్రతిభను కనపరిచారు. కర్నూలు జిల్లా, మండల కేంద్రమైన గూడూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కుసినేని గిడ్డయ్య, కుసినేని సావిత్రి దంపతులకు నాలుగవ సంతానంగా జన్మించిన కుసినేని తనూజ ఐదవ తరగతి వరకు గూడూరు పట్టణంలోని జ్యోతి పబ్లిక్ హై స్కూల్లో, పదవ తరగతి వరకు గూడూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించారు .ఈ పాఠశాలలో పదవ తరగతిలో అత్యధికంగా మార్పులు దక్కించుకున్నందుకు అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుపతిలో నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో జిల్లా నుంచి మొదటి స్థానంలో నిలిచి ముఖ్యమంత్రి నుంచి అవార్డు అందుకున్నారు .ఆ తర్వాత కర్నూలు నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించారు. ఐదు సంవత్సరాల క్రితం నిర్వహించిన నీట్ యూజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభను కనపరిచి కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు దక్కించుకున్నారు .ఈ నెల మూడవ తేదీ నీట్ పీజీ ప్రవేశ పరీక్షను జాతీయస్థాయిలో నిర్వహించారు .ఈ పరీక్షలో 573 మార్కులు సాధించి జాతీయస్థాయిలో 6675 ర్యాంకు దక్కించుకున్నారు. జాతీయ స్థాయిలో ఈ ర్యాంకు రావడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు ,అధ్యాపకులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో నీట్ పీజీ పరీక్షలు రెండు సెషన్స్ లో నిర్వహించేవారు. అయితే ఈ ఏడాది ఈనెల మూడవ తేదీ ఒకే సెషన్స్ లో జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహించారు. దీంతో దేశవ్యాప్తంగా నీట్ పీజీ పరీక్షలు రాసిన విద్యార్థులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. అందరికీ వారి ప్రతిభ ఆధారంగా మార్కులు రావడంతో ఈ విధానాన్ని ఆమోదిస్తూ సర్వత్ర హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు .కాగా నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనపరిచిన వారికి మొదట జాతీయ స్థాయిలో 50 శాతం కోటా కింద మెడికల్ పిజి సీట్లు భర్తీ చేస్తారు. ఆ తర్వాత రాష్ట్ర కోటాలో పీజీ మెడికల్ సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేస్తారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి



**మహానంది, పల్లె వెలుగు** అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ సీఐటీయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మహానంది తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు అందజేశారు. వారు మాట్లాడుతూ..కనీస వేతనం రూ. 26 ఇవ్వాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్, ఇన్, అవుట్ రద్దు చేయాలని, మీనీలను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ జీవో ఇవ్వాలన్నారు. గ్రాడ్యుటిలో జీవోలు మార్పు చేయాలన్నారు. అంగన్వాడీ యూనియన్లను చర్చలకు పిలిచి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, సావిత్రి, ఉమామహేశ్వరి, కళావతి, చంద్రకళా తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి జిల్లా ప్రజాప్రతినిధులు మాట్లాడాలి...

**నిర్మాణం దశలో ఆగిపోయిన భవనాలకు నిధులు కేటాయించాలి...**

**కడప ఇన్చార్జ్ ఆగస్టు 21 పల్లె వెలుగు** వైవియు లో ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా, బిఎడ్ కళాశాలను ఏర్పాటు చేయాలి... ఆర్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ ప్రభుత్వానికి డిమాండ్ ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైవియులోని మేనేజ్మెంట్ బ్లాక్ వద్ద భారీగా విద్యార్థులతో ఆందోళన... యోగివేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి 100 కోట్ల నిధులు కేటాయించాలని నిర్మాణ దశలో ఆగిపోయిన భవనాలను పూర్తి చేయాలని జిల్లాలోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై వత్తిడి చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం వైవియులోని మేనేజ్మెంట్ బ్లాక్ వద్ద విద్యార్థులతో భారీగా ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా డి. యం.ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ గత ఇరవై సంవత్సరాలగా అరకొర నిధులతో రాష్ట్రంలోని మిగతా యూనివర్సిటీల కంటే తక్కువ నిధులు కేటాయిస్తూ వైవియును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. జిల్లాలో విద్యాభివృద్ధి జరిగి ఇక్కడి విద్యార్థులు ఉన్నస్థాయికి వెళ్లాలంటే అది వైవియు అభివృద్ధితోనే సాధ్యం అన్నారు. అనేక విషయాల్లో మంచి పరిశోధనాలు, భోదనా ఉన్న కూడా నిధుల కొరతతో అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం లేదన్నారు. వైవియులో ప్రధాన పరిపాలన భవనం, మేనేజ్మెంట్ భవనాలు, హాస్పిటల్, ప్రహరీ గోడ ఇలా అన్ని కూడా నిర్మాణ దశలో ఆగిపోయాయన్ని, అదేవిధంగా వైవియు అభివృద్ధి ప్రణాళికలో ఉన్న వైస్ ఛాన్సర్, రిజిస్ట్రార్ బంగ్లాలు, టీచింగ్, నాన్ టీచింగ్ నివాస సముదాయలు, స్కూల్ ఇలా వేటికి కూడా నిధులు ఇవ్వలేదన్నారు. ఇవన్నీ పూర్తతే దేశంలోని ప్రధాన యూనివర్సిటీలతో పోటీ పడే స్థాయిలో వైవియు ఉంటుందన్నారు. అదేవిధంగా వైవియులో ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్, లా,బి.ఎడ్ లాంటి కళాశాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు...



ఇవన్నీ జరగాలంటే జిల్లా లోని ప్రజాప్రతినిధులు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి వై. వి. యు కు నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. దీనికోసం ఆర్ఎస్ఎఫ్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ యూనివర్సిటీ కన్వీనర్ నరసింహులు నాయకులు మనోజ్, గణేష్,గోవర్ధన్, బాషా, బాబాయ్, నవీన్ పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న - టిడిపి సీనియర్ -మాజీ జడ్పీటీసీ యామ గుర్రప్ప

## హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ , విద్యార్థులు


## విద్యార్థుల కష్టం తీర్చినందుకు యామ గుర్రప్ప. కు తోటి నేతల , ప్రజల అభినందనలు

**శిరివెళ్ళ : పల్లె వెలుగు :** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లో ఈ నెల 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ను విద్యార్థులు పాఠశాలకు రోడ్డు కావాలని కోరారు. విద్యార్థుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కేవలం వారం వ్యవధిలోనే మాజీ జడ్పీటీసీ యామ గురప్ప తన సొంత నిధులతో టిప్పర్ ల ద్వారా చిప్స్ ను వేయించి డోజర్ ద్వారా చదును చేయించారు. చినుకు పడ్డ చిత్తడిగా మారిన దారిపై స్కూల్ కు వెళ్లాలంటే చాలా అవస్థలు పడే వారిమని ఇప్పుడు ఆ ఇబ్బందులు లేవని విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఇశ్రాత్ బేగం , పాఠశాల అధ్యాపకులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేసి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలుపుకొన్నారు. మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పడే కష్టాన్ని తీర్చినందుకు మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప కు తోటి నేతల నుండి , గ్రామ ప్రజల నుండి , విద్యార్థిని %--% విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పెద్ద అభినందనలు వెలువెత్తుతున్నాయి.

ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ తిరుమల రవి , స్థానిక టీడీపీ నేతలు , పాఠశాల అధ్యాపకులు , విద్యార్థిని %--% విద్యార్థులు , పాఠశాల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ చంద్రశేఖర్ కు ఎస్పీ అభినందన



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గురువారం అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. ఇటివల మహానంది పుణ్యక్షేత్రానికి దైవదర్శనార్థం కరా?టక రాష్ట్రానికి చెందిన భక్తులు కారులో వచ్చారు. చిన్నారిని లోపలే ఉంచి ఆదమరుపులో దైవ దర్శనార్థమై వెళ్లాగా, చిన్నారికి ఊపిరి ఆడక ఏడుస్తూ ఉండడాన్ని కానిస్టేబుల్ చంద్రశేఖర్ గమనించి,ఎస్సై కు సమాచారం చేరవేసి వెంటనే కారు అద్దాలను పగలగొట్టి చిన్నారిని చాకచక్యంగా ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీతోపాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో ఎంతో సమయసూార్తితో చిన్నారి ప్రాణాలు కాపాడడం అభినందనీయం అని ఎస్పీ అన్నారు. ఇదేవిధంగా మరింత ఉత్సాహంతో విధులు నిర్వర్తిస్తూ, పోలీస్ శాఖకు మంచి కీర్తిని తీసుకురావాలన్నారు.

# డిఎస్పీని కలిసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 21** జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు మద్రి ఆదాము అలియాస్ గుంటెప్ప మాదిగ ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం, ఎమ్మిగనూరు టౌన్ డీఎస్పీ ఆఫీస్ నందు ఇటీవల ఎమ్మిగనూరు నూతన డిఎస్పీగా విచ్చేసిన భార్గవి మేడమ్ గారిని మర్యాదపూర్వకంగా శాలువా కప్పి పుష్పగుచ్చమమిచ్చి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం, పెద్దకడబూరు, మాధవరం, కౌతాళం, కోసిగి, ఎమ్మిగనూరు టౌన్ లలో ఆధిపత్య కులాలు దళిత గిరిజనుల పైన అంటరానితనం కులవివక్షత దాడులు హత్యలు మానభంగాలు ఆలయ ప్రవేశాలు జరగకుండా, రెండు గ్లాసుల పద్ధతులు నెమలు విప్పు పింఛంలాగ నాట్యం చేస్తున్నవి. బాధితులు పైన పేర్కొన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేస్తే 72 గంటలైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు కట్టుకోకుండా నిర్లక్ష్యం చేస్తే జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘము పోలీస్ స్టేషన్ల ముందు ధర్నాలు చేస్తే అప్పుడు ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు అయినప్పటికీ డీఎస్పీ విచారణలో ముద్దాయిలకు మద్దతుగా ఉంటూ కేసులను ఫాల్స్ చేస్తున్నారు. ముద్దాయిలకు భయం లేకుండా పోతూ ఉన్నది. రాబోయే రోజుల్లో ఎమ్మిగనూరు డివిజన్లో ఏ ఒక్క దళిత గిరిజనుల పైన కుల వివక్షత జరిగితే బాధితుడు ఫిర్యాదు చేస్తే వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి ముద్దాయిలను రిమైండ్ కు తరలించి, శిక్షలు పడే విధంగా దోహదం చేయాలని మాట్లాడి, కర్నూలు జిల్లాలోని ఏ ఒక్క దళిత గిరిజనలకు అన్యాయం జరిగిన మొట్టమొదటిసారిగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం ఖండించి బాధితులు, బాధిత కుటుంబాలకు అండగా నిలబడడం జరుగుతూ ఉన్నదని మాట్లాడితే అందుకుగాను డీఎస్పీ సానుకూలంగా స్పందించి ఇకమీదట ఎస్సీ ఎస్టీల పైన ఏ అన్యాయం జరిగిన నా ద ృష్టికి తీసుకోరండి వెంటనే ముద్దాయిలపైన కేసులు కడతామని తెలపడం జరిగిందని మాట్లాడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గంధాలము మణికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పెద్ద ముష్టి అబ్రహం మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్క, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు నాయకంటి ఆదాము మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు శావల భాస్కర్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ జి టి ఆర్ యం విద్యార్థులకు నగదు బహుమతి పంపిణీ.

### శ్రీ జి టి ఆర్ యమ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



**శిరివెళ్ళ:– పల్లె వెలుగు** మండల పరిధిలోని స్థానిక శ్రీ జి టి ఆర్ యం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై నంద్యాల జిల్లా స్థాయిలో జరిగిన క్విజ్ కాంపిటీషన్ లో యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి మెమోరి యల్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులు అయిన పి. నాగసురేంద్ర, ఫస్ట్ బైపిసి, మరియు, ఎస్. మహమ్మద్ ఉస్మాన్, ఫస్ట్ యం పీ సీ విద్యార్థు లు పాల్గొని జిల్లా స్థాయిలో రెండవ బహుమతిని సాధించి విజేతలుగా నిలిచా రు. ఈ బహుమతి సాధించి నందుకు జిల్లా అధికారులు లెప్రసి ఎయిడ్స్ %డ% టి బీ అధికారిణి డాక్టర్ సరదా బాయి మరియు క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, శ్రీ జి టి ఆర్ యం కళాశాల ఇద్దరి విద్యా ర్థులకు కలిపి రూ.4000లు బహుమతిని అందజేశారు. ఈ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మన నంద్యాల జిల్లా ఇంటర్మీడి యట్ కళాశాలల నుండి 10 టీములు పాల్గొన్నారు. మా కళాశాల విద్యార్థులు ఈ బహుమతి సాధించినందుకు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు,రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ బాల చింతలయ్య, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## గాంధీ రోడ్డులో డ్రైనేజీ కాలవను పూర్తిగా తవ్వేశారు



**ప్రొద్దుటూరు ఆగస్టు 21 పల్లె వెలుగు** గాంధీ రోడ్డు లోని డ్రైనేజీ చిన్నపాటి వర్షానికి సైతం మునిగిపోయి చెరువుల మారుతున్నది గాంధీ రోడ్డులో డ్రైనేజీ కాలువను ప్రైవేట్ వ్యక్తులు పూర్తిగా తవ్వేశారు గోల్డ్ షాప్ పక్కన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం మున్సిపల్ ప్రధాన డ్రైనేజీ కాలువను పూర్తిగా తవ్వేశారు. ప్రస్తుతం అక్కడ కాల్వ అనేదే లేకుండా పోయినది. మురుగునీరు. వర్షపు నీరు ముందుకు వెళ్లే దారి లేక రోడ్డుపైకి చేరుతోంది.

## శ్రీ శక్తి మా ఆడవాళ్లకు ఒక వరం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు - గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న



**నందవరం పల్లె వెలుగు ఆగస్టు 21** నందవరం మండలంలో కనకవీడుగ్రామంలో శ్రీ శక్తి పథకం ద్వారా ఎమ్మిగనూరుకు బయలుదేరుతున్న మహిళలకు ఫ్రీ బస్సులు ఏర్పాటు చేశారు , శ్రీ శక్తి, మా ఆడవాళ్లకు మహాశక్తి, మేము ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి ఎప్పటికీ రుణపడి ఉంటామని మహిళలు తెలిపినారు, గ్రామ టిడిపి అధ్యక్షులు డబ్బా ఈరన్న , టిడిపి నాయకులు మోజెస్, జక్కయ్య, సామ్యూల్ , లక్ష్మన్న లింగన్న పూజారి నాగప్ప కాశప్ప మహిళలు తదితరులు పాల్గొన్నారు



# శిథిలావస్థలో...

## వ్యవసాయ కార్యాలయం..?

**- శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయాన్ని పట్టించుకోని వ్యవసాయ అధికారి...**

**- పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న నూతన మండల వ్యవసాయ అధికారిని....**


**- ఉన్నత అధికారులైన చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం...**




**( పల్లె వెలుగు న్యూస్ ) ఆగస్టు 21 పెద్దకడుబూరు మండలం :-** కర్నూలు జిల్లా, మంత్రాలయం నియోజకవర్గం, మండల కేంద్రమైన పెద్దకడబూరు మండల వ్యవసాయ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. ఈ భవనం పైకప్పు యొక్క సిమెంట్ పెచ్చులు ఊడిపోయి లోపలి ఇనుప రాడ్లు బయటకు కనిపిస్తున్నాయి. ఈ భవనం ఎప్పుడు ఏ సమయంలో క్రిందికి పడుతుందేమోనని పలు సమస్యల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన రైతులు చర్చించుకోవడం విశేషం. శిథిలావస్థకు చేరుకున్న ఈ వ్యవసాయ కార్యాలయాన్ని బాగు చేయాలని మండలంలోని పలువురు రైతులు గురువారం పత్రిక ముఖాన ఉన్నత అధికారులను కోరారు. వివిధ సమస్యల కొరకు వ్యవసాయ కార్యాలయానికి రావాలంటేనే భయం భయంగా ఉందని రైతులు వారి ఆవేదనను వ్యక్త పరిచారు. పెద్దకడుబూరు మండలానికి బదిలీ పై వచ్చిన నూతన వ్యవసాయ అధికారికి, వారు విధులు నిర్వహిస్తున్న కార్యాలయం శిథిలావస్థకు చేరుకుందన్న విషయం తెలియదా, లేక చూసి చూడనట్టు ఉన్నారా అని వారు ప్రశ్నించారు. చాలా కాలం క్రితం నిర్మించబడ్డ ఈ వ్యవసాయ కార్యాలయం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనను గుప్పట్లో ఉంచుకొని, కేవలం తమ సమస్యల కొరకే కార్యాలయానికి వెళ్తున్నామని పలువురు రైతులు పేర్కొన్నారు. ఈ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారికి ఈ సమస్య పెద్దగా పట్టినట్టు లేదని, కావున తక్షణమే సంభంధిత వ్యవసాయ ఉన్నత అధికారులు ఈ కార్యాలయాన్ని సందర్శించి వెంటనే ఈ కార్యాలయం మరమ్మత్తులను చేపట్టాలని గ్రామ ప్రజలు వారి ఆవేదనను వ్యక్త పరుస్తూ పత్రిక ముఖాన ఉన్నత అధికారులను కోరారు. శిథిలావస్థకు చేరుకున్న మండల వ్యవసాయ కార్యాలయం ప్రమాదకరమైన స్థితిలో ఉందని, పాతబడిపోయి కూలిపోయే దశలో ఉన్న ఈ కార్యాలయ భవనానికి మోక్షం కల్పించడంలో ఇక్కడి అధికారులు విఫలం అయ్యారని, మండలంలోని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. కార్యాలయం మెట్లు, బునాది కూడా పూర్తిగా పగుళ్లు పట్టాయని, వెంటనే ఈ వ్యవసాయ కార్యాలయానికి మరమ్మత్తులు చేపట్టి ఇటు అధికారులకు గాని మరియు ప్రజలకు గాని ఏమాత్రం హానికరం లేనట్టు చూడాలని ఉన్నత స్థాయి అధికారులకు స్థానిక మండల ప్రజలు కోరుతున్నారు...



## అడ్మినిస్ట్రేషన్ ఏవోగా కౌసల్య బాధ్యతలు స్వీకరణ...



**( పల్లె వెలుగు న్యూస్ )ప్రతినిధి షబ్బీర్ షా / పెద్దకడుబూరు మండలం ఆగస్టు 21 :-** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన్ ఏవో గా కౌసల్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు మునుపు జిల్లా పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన అనంతరం ప్రస్తుతం పెద్దకడుబూరు మండల పరిషత్ ఏవో గా ఇక్కడికి రావడం జరిగిందని ఆమె తెలిపారు. అనంతరం మండల అధ్యక్షురాలు ఎంపీపీ బాపురం శ్రీవిద్య, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన ఏవో కౌసల్య మాట్లాడుతూ మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులందరికి అందుబాటులో ఉండి మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా క ృషి చేస్తానని పేర్కొన్నారు... మండల అభివ ృద్ధికి మరియు ప్రజలందరి సంక్షేమానికి తప్పకుండ క ృషి చేస్తానన్నారు...

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి: సీఐ దస్తగిరి బాబు:



**శిరివెళ్ళ : పల్లె వెలుగు–** స్థానిక మండల పరిధిలో–గణేష్ ఉత్సావాల సందర్బంగా శిరివెళ్ళ పోలీస్ స్టేషన్ లో సీఐ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఇరు మతాల పెద్దలకు , గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్లతో పీస్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పోలీసు శాఖ , విద్యుత్తు శాఖ , పారిశ్యుద్ధ శాఖ తరపున పలు సూచనలు చేశారు. పండుగాను శాంతియూతంగా నిర్వహించుకోవాలని సీఐ దస్తగిరి బాబు పేర్కొన్నారు. అనవసర ఖర్చులు మాని పేదలకు సాయం చేయాలనీ కోరారు.

## సహకార సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మార్తల నరసింహారెడ్డి. డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం



**చాపాడు ఆగస్టు 21 పల్లె వెలుగు** చాపాడు మండలం అల్లాడుపల్లి సహకార సంఘం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మర్తల నరసింహ రెడ్డి,డైరెక్టర్ లుగా సుదర్శన్ ,వీరారెడ్డి లు ప్రమాణ స్వీకారం. .ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి

**ఎమ్మెల్యేపుట్టాసుధాకర్యాదవ్ మాట్లాడుతూ.** ..అల్లాడుపల్లె సొసైటీ 1976 లో ప్రారంభం అయినది నేడు దినదిన అభివ ృద్ధి జరిగింది ..సొసైటీ లో అప్పు తీసుకుంటే సబ్సిడీపోను పావలా వడ్డీ మాత్రమే పడుతుంది .అప్పు ఎగ్గొడితే ఆస్తిని జాప్తు చేసే అధికారాలు సొసైటీ లకు ఉంటాయి. .రుణాలు మాఫీ అవుతాయి అని రైతులు బాకీ కట్టడం లేదు. .అల్లాడుపల్లెరెండువేలపైచిలుకురైతులవద్ద సొసైటీ లో 11 కోట్ల రుణాలు ఉన్నాయ్ వాటిని పొరపాటు జరగకుండా వసూలు చేయాలి. .అల్లాడుపల్లె లో కళ్యాణ మండపం కోటి రూపాయలు పైన వెచ్చించి నిర్మించాం. . మైదుకూరు నియోజకవర్గం లో అయిదు సొసైటీ లను పాలక మండలి చైర్మన్లు, సొసైటీ అధికారులు అభివ ృద్ధి చేయాలి.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతు లు తప్పనిసరిగా తీసుకోవాలి..... ఎస్సై మహమ్మద్ రఫీ.




**రుద్రవరం. పల్లె వెలుగు :** మండలంలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి సందర్భేగా విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. గురువారం ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసుకునే గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ప్రత్యేకంగా %స్త్రుఅవంప్త్రుబ్ఖిజ.అవ్%లి అనే వెబ్సైట్ ని ప్రారంభించింది. మండపాల నిర్వాహకులు ఈ వెబ్సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో ఆన్లైన్లో అనుమతులు పొందాలన్నారు. అనుమతులు పొందడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న తర్వాత, సంబంధిత పోలీస్ అధికారి మండప స్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల ప్రకారం ఉంటే %ఝ=% కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని (%చీూజ%) జారీ చేస్తారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు మాత్రమే ఈ అనుమతులు తప్పనిసరి. ఈ ఆన్లైన్ వ్యవస్థ ఉత్సవాలను సురక్షితంగా, పారదర్శకంగా నిర్వహించడానికి ఉద్దేశించబడింది

## కొవ్వొత్తులతో, పూలమలతో నివాళి



**హొళగుంద. పల్లె వెలుగు ఆగస్టు 21** చిగిలి గ్రామంలో మరణించిన (6మంది విద్యర్థిలు) చిన్నారుల చిత్రపటానికి కొవ్వొత్తులతో, పూలమలతో నివాళులర్పించడం జరిగింది. హొళగుంద మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టాండ్ లో సంగొల్లి రాయన్న సేన ఆలూరు తాలూకా ప్రధాన కార్యదర్శి మంజునాథ్ గౌడ్ ఆధ్వర్యంలో..... హొళగుంద గ్రామ ప్రజలు, స్వచ్చంద సంస్థల నాయకుల అధ్యక్షతన (నేత ృత్వంలో)...చిగిలి గ్రామంలో మరణించినటువంటి చిన్నారుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది సంగొల్లి రాయన్న సేన తాలూకా ప్రధాన కార్యదర్శి మరియు మంజునాథ్ గౌడ్ మరియు అఖిలపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు స్వఛ్ఛేద సంస్థల అధినేతలు మాట్లాడుతూ...నిన్న ఆలూరు నియోజకవర్గం పరిధిలోని ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో ఆరుగురు చిన్నారులు శశి కుమార్, మెహబూబ్, సాయికిరణ్, కిన్నెర సాయి ,బీమా,వీరేంద్ర , సాయంత్రం ఆడుకుంటూ ఛిగిలి గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉన్న నీటి కుంటలో పడి చనిపోవడం చాలా బాధాకరమని అని అన్నారు ఆరుగురు చిన్నారుల ఆత్మ శాంతించాలని ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని,ఆ చిన్నారుల కుటుంబాలకు దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు, అలాగే ప్రభుత్వం కూడా ఆ చిన్నారుల కుటుంబాలకు ఆర్థికపరంగా, విద్యాపరంగా, అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు వీరన్ గౌడ్ డాక్టర్ తిప్పయ్య, బిజెపి మండల అధ్యక్షుడు ప్రసాద్, జనసేన కన్వీనర్ అశోక్, టీడీపీ నేతలు మోయిన్ ,జాకీర్, రామాంజి, బిజెపి నాయకులు ఉల్లిగన్న, మహేష్, మాదాసి కురువ తాలూక ప్రధాన కార్యదర్శి మల్లయ్య, మండల నాయకులు పంపా, నరగల్ల, బీరప్ప, సుధ, వేణు,గోవర్ధన్, మరియు హొళగుంద గ్రామ ప్రజలు యువ నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పనుల జాతర:జిల్లా కలెక్టర్

## ఎంపిడిఓలు,ఎంపీఓలు,డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు,ఏపీఓలతో వీడియా కాన్పరెన్స్

**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి**: ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివ ృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర – 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు,డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు,ఏపీఓలతో వీడియా కానారేన్స్ నిర్వహించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివ ృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో 3.93 కోట్ల వ్యయంతో 1075 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు,ఎంపిడిఓ లు,ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు.పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్,గ్రామీణాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు.ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు,అజోల్ల,చెక్ డామ్స్,కంపోస్ట్ పిట్స్,పౌల్ట్రీ షెడ్స్,స్వఛ్ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుద్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వఛ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యంతో పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను,కుటుంబాలను గుర్తించాలని వారిని కూడా సన్మానించాలని సూచించారు.నీటి సంరక్షణ మరియు భూగర్ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలన్నారు.ఫలవనాలు వనమహోత్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు మరియు పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు.గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాల కృష?, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వేముకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టీం కి బహుమతులు అందజేస్తున్న బిజెపి నాయకులు దేశాయ్ గురురాజ్



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 21** పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మిగనూరు నియోజకవర్గం ప్రజల ఆరాధ్య దైవంగా భావించే దివంగత నేత శ్రీ మాచాని సోమప్ప స్మారకార్థం 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ఫిజికల్లీ ఛాలెంజ్ క్రికెట్ టోర్నమెంట్ సందర్బంగా వీవర్స్ కాలనీ గ్రౌండ్స్ లో జరుగుచున్న క్రికెట్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా హాజరైన బారతీయ జనతా పార్టీ నాయకులు దేశాయ్ గురురాజ్ , ఈ సందర్బంగా ఆయన మాట్లాడుచు ఇలాంటి కార్యక్రమాలను మన ఎమ్మిగనూరు టౌన్ లో నిర్వహిస్తున్నందుకు మేనేజిమెంట్ వారికి దన్యవాదములు తెలియచెస్తూ అన్ని ప్రభుత్వ ఉద్యోగులను మరియు మిగతా అన్ని సెక్టార్ల వారిని సమన్వయపరిచి క్రీడలకు ప్రోత్సాహమివ్వడం అనేది గొప్ప విషయం అన్నారు. ఈ రొజు జరిగిన పోటీలో భరత్ అడ్వొకేట్ టీము మరియు రెవిన్యూ డిపార్టుమెంట్ టీము తలపడగా రెవిన్యూ డిపార్టుమెంట్ టీము గెలుపొందింది. వారికి గురురాజ్ దేశాయ్ మూమెంటోలను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాచాని సొమప్ప ట్రస్ట్ కృష?య్య , ఆర్గనైజర్ షరిఫ్ , అన్వార్ బాష , మాజీ సర్పంచు %బూజ% కాలువ చైర్మన్ రామన్న గౌడు , బిజెపి నాయకులు కె శివ, బిజెపి మైనారిటీ నాయకులు బైలుప్పుల సుభాన్ , డానియల్ , మినల్లా, గని తదితరులు పాల్గోన్నారు.



# పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతులను ఏర్పాటు చేసుకోవాలి :జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి**: వినాయక చవితి సందరరేగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందరరేలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా,ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం

## పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ ద్వారా వివరాలను నమోదు చేసుకుని సహకరించాలి

## జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి**: పోలీసు శాఖ వారు రూపొందించిన గణేష్ మండపం నిర్వహణకు సంబంధించిన ఆన్లైన్ ఇనార్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ మరియు మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమే రూపొందించిందని అని,ఈ యొక్క సమాచారం ద్వారా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందని,ఆన్ లైన్ ఇనార్మేషన్ కు ఎటువంటి రుసుము లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపిఎస్ తెలిపారు. గణేష్ ఉత్సవాల నిర్వాహకులు గణేష్ విగ్రహాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయుటకు ముందు,ముందస్తు సమాచారం పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, అందుకోసం ఏదైనా కంప్యూటర్, మొబైల్ ద్వారా నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని సూచించారు.

**వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసే భూపాలపల్లి జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి** గణేష్ మండపాలను ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్ శాఖ వారి అనుమతి పత్రంతోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలి.మండపాలకు పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు వాలంటరీలు ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.గణేష్ ప్రతిమలు కూర్చోబెట్టే ప్రదేశంలో షెడ్డు నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలి, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.మండపాల్లో మరియు శోభాయాత్రలో ఎట్టి పరిస్థితుల్లో డీజే లను ఏర్పాటు చేయరాదు.విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు, ప్రార్థన మందిరాలకు, వృద్ధులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి.మండపాల వద్ద భక్తి గీతాలు మాత్రమే ప్లే చేయాలి. గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు చేయడం, ఇతరులను కించపరిచే విధంగా ప్రసంగాలు, పాటలు ఏర్పాటు చేయడం పూర్తిగా నిషేధం. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా మండపాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పూర్తిగ నిషేధం.మండపాల్లో ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన రోజున నిర్దిష్ట సమయానికి విగ్రహాలను మండపానికి చేరుకునే విధంగా నిర్వాహకులు చూసుకోవాలి.మధ్యాహ్నం నుండే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తయ్యే విధంగా మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలి.గణేష్ శోభాయాత్ర సమయంలో ఇతరులపై రంగులు చల్లడం చేయకూడదు.శోభయాత్ర సమయంలో ఇతరులను కించపరిచే విధంగా స్లొగన్స్ చేయకూడదు. శోభయాత్ర సమయంలో టపాసులు పేల్చడం పూర్తిగా నిషేధం.సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి రుమర్స్, వదంతులు నమ్మకూడదు ఎలాంటి సందేహం ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలి.గణేష్ శోభాయాత్రకు ఉపయోగించే వాహనాలను సరైన కండిషన్లో ఉండాలి , అదేవిధంగా డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహనం సంబంధించిన పేపర్స్ ఉండాలీ.పోలీసు వారు సూచించిన పై నియమాలను మరియు నిబంధనలను పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరగడానికి పోలీసు వారికి గణేష్ మండప నిర్వాహకులు, భక్తులు సహకరించవలసిందిగా ఎస్పీ కోరారు.

# ఖర్గేతో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి భేటీ

వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి నిన్న మధ్యాహ్నం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆయన నివాసంలో కలిశారు. అయితే, ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నట్లు వైసీపీ ప్రకటించిన నేపథ్యంలో ఆ పార్టీ నేత కాంగ్రెస్ అధ్యక్షుడిని కలవడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకొంది. కాగా, ఇలా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలవడంపై వైసీపీ ఎంపీ స్పందించారు. తాను కేవలం మర్యాదపూర్వకంగానే ఖర్గేను కలిసినట్లు రఘునాథరెడ్డి తెలిపారు. ఆయన కరా?టక హోంమంత్రిగా ఉన్నప్పటి నుంచి తనకు పరిచయం ఉందని, ఆ పరిచయం మేరకు ఇప్పుడు కలిసినట్లు వెల్లడించారు. ఇది స్నేహపూర్వక సమావేశం మాత్రమేనని, దీనిపై అత్యుత్సాహం చూపించాల్సిన అవసరం లేదన్నారు. దీనికి రాజకీయాలు ఆపాదిస్తూ వక్రీకరించ వద్దని ఆయన కోరారు. గతేడాది కాలంగా తనపై పలుమార్లు ఇలాంటి ప్రచారాలు చేశారని ఆరోపించారు. తాను వైసీపీ పార్టీ ఎంపీనని, తన ప్రయాణం జగన్ వెంటేనని రఘునాథరెడ్డి స్పష్టం చేశారు.

# కస్తూర్బా గాంధీ స్కూల్లో హెల్త్ క్యాంప్ పిల్లలందరికీ వైద్య పరీక్షలు : డాక్టర్ నాగరాణి

**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి:** మొగుళ్లపల్లి మండలం కొరికిశాల కస్తూర్బా గాంధీ స్కూల్లో 8 మంది పిల్లలకు వైరల్ ఫీవర్స్ వచ్చినట్లు పిహెచ్సి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగరాణి చెప్పారు.ఇందులో నలుగురు పిల్లలకు జ్వరంతో వాంతులు వచ్చినట్లు చెప్పారు. కస్తూర్బా స్కూల్లో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, గురువారం స్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ చెప్పారు.కాగా సోషల్ మీడియా గ్రూపుల్లో ఫుడ్ పాయిజన్ జరిగిందని వస్తున్న సందేశాలపై వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడం కోసం జిల్లా విద్యా శాఖాధికారి రాజేందర్, ఇన్చార్జి జిల్లా వైద్యాధికారి సునీత, మొగులపల్లి ఎస్సై అశోక్ హుటాహుటిన పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్కూల్ ఎస్ ఓ శైలజను వైరల్ ఫీవర్స్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. సోషల్ మీడియా గ్రూపులో ఫుడ్ పాయిజన్ అయినట్లు వస్తున్న మెసేజిలు ముమ్మాటికీ అవాహస్తమని, పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందొద్దని డిఈఓ రాజేందర్ సూచించారు.హోటళ్లు నుండి తెచ్చే ఆహార పదార్థాలు అనుమతించొద్దని ఎస్ఓ ఆదేశించారు.



# జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది టి.ఎస్ జే.యూ

## జర్నలిస్ట్ లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి.

## జిల్లా అధ్యక్షులు సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్




**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి** :జర్నలిస్ట్ ల పక్షాన నిలిచేది తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ ఎస్ యు జె ఐ అని జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ లు అన్నారు.కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జర్నలిస్ట్ ల పక్షాన టి ఎస్ జే యూ పోరడుతుందని స్పష్టం చేశారు.ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ కల్పించిన ఘనత మాదే అన్నారు.జర్నలిస్ట్ ల భద్రత దృష్ట్యా ఏ యూనియన్ చేయని విధంగా టి ఎస్.జే.యూ రాష్ట్ర అధ్యక్షులు నారగొని పురుషోత్తం,ప్రధానం కార్యదర్శి తోకల అనిల్,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ ల సూచనతో యూనియన్ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి జర్నలిస్ట్ కు రూ.5 లక్షల ప్రమా భీమా కల్పించిన ఏకైక యూనియన్ మాదే అన్నారు.అంతే కాకుండా టి ఎస్ జెయూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పదార్థాల నియంత్రణపై విస్తృత కార్యక్రమం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు.వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల కొన్ని యూనియన్లు మా యూనియన్ సభ్యులను మభ్యపెడుతూ తమ యూనియన్లో చేర్చుకుంటున్నట్లు తెలుస్తుంది.ఆ యూనియన్ నేతలు ఇప్పటివరకు జర్నలిస్టులకు ఏం చేశారో చెప్పాకే జర్నలిస్ట్ లు నిర?యం తీసుకోవాలని కోరుతున్నాము.మా యూనియన్ ఎప్పుడు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని జర్నలిస్టులు మిత్రులకు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు..జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్,జిల్లాప్రచార కార్యదర్శి కారుకూరి సతీష్ సంయుక్త కార్యదర్శి కడపక రవి,బోళ్లపల్లి జగన్ గౌడ్, జోడు ప్రదీప్ ముదిరాజ్,మారపల్లి చంద్రమౌలి,దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# పిఎం అవాస్ యోజన సర్వే పనులను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలి :జిల్లా కలెక్టర్

**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలో పిఎం అవాస్ యోజన సర్వే పనులను ఈ నెలాఖరు లోపు పూర్తిచేసి ఆన్లైన్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి గృహ నిర్మాణ,ఎంపిడిఓలతో వీడియో కానారేన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 55,444 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 3,359 ఇండ్లు మాత్రమే సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే పనులను వేగవంతం చేసి ప్రతిరోజూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని సర్వే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతి రోజు సర్వే నివేదికలు తనకు అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపిడీవోలు సర్వే పూర్తి చేయడాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని తెలిపారు. కాటారం డివిజన్ లో చాలా నత్తనడకన జరుగుతున్నదని వేగం పెంచాలని ఆదేశించారు. వేగం పెంచేందుకు ఎంపిడీవోలకు అదనపు లాగిన్స్ కూడా ఇచ్చామని, డ్రైవ్ చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి.

## ఐక్య విద్యార్థి సంఘాలు (టీ.వీ.యు.వి, ఎన్.ఎస్.ఎఫ్)



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 21, పల్లె వెలుగు** ఈరోజు ఐక్య విద్యార్థి సంఘాలు (టీవీ యు వి, ఎన్ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలని కోరుతూ విద్యార్థులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్,జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ....రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ (ఫీజు రీయింబర్సమెంట్) గత మూడు సంవత్సరాలుగా సుమారు 7వేల కోట్ల నిధుల బకాయిలు పెండింగ్లో ఉన్నాయని, స్కాలర్షిప్ లు విడుదల చేయకపోవడంతో వివిధ రకాలైన కోర్సులు చదువుతున్న విద్యార్థులు తమ ఉన్నత చదువులు కొనసాగించలేక పోతున్నారని అన్నారు. కొంతమంది విద్యార్థులు తమ కోర్సును పూర్తిచేసుకుని సర్టిఫికెట్స్ కోసం కళాశాలలకు వెళితే పలు ప్రైవేటు యాజమాన్యాలు ఫీజు చెల్లించనిదే సర్టిఫికెట్లు ఇవ్వబోమని చెప్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్ ల విడుదల విషయంలో మీన మేషాలు లెక్కించడం, కాకమ్మ కథలు చెప్పడం సరికాదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులు పడుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్(ఫీజు రీయింబర్స్మెంట్ల)ను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ దేవాలయానికి వంట పాత్రల బహూకరణ



**కరీంనగర్ ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి:** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ దేవాలయంలో ప్రతి శుక్రవారం గత 26 వారాలుగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నారు.దీనికి కావలసిన వంట పాత్రలను కీర్తిశేషులు నూనె వీరయ్య- ఓదమ్మ దంపతుల జ్ఞాపకార్థం,వారి కుటుంబ సభ్యులు కుమారుడు,కోడలు నూనె.సతీష్-పద్మ ,మనుమరాలు,మనుమడుసౌమ్య ,రాజు ,గ్రామం :కన్నాపూర్, మండలం: శంకరపట్నం, జిల్లా: కరీంనగర్ వారి నివాసం హైదరాబాద్ వాస్తవ్యులు రూ:6000 విలువగల వంట పాత్రలు బహుకరణ చేసినారు.ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము చేస్తున్న కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు మాకు వెంట ఉంటూ ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలు దరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ వారందరినీ పెద్దమ్మతల్లి ఎల్లవేళలా కాపాడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్నముదిరాజ్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ సభ్యులురాయణవేణిఅంజి, రాయణవేణి.సాగర్,అర్జునసాయి,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, మాజీ వార్డ్ మెంబర్ స్వరూప- చంద్రయ్య, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు రాయణవేణి మధునయ్య,డైరెక్టర్ రాయణవేణి కనకయ్యలు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు.





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 21, పల్లె వెలుగు** ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గడ్ పూర్ గ్రామంలోని పల్లె దవాఖానాను సందర్శించి మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వైద్యులు, సిబ్బంది వృద్ధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో మాత్రమే ఇల్లు నిర్మించుకునేలా వారికి అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. చిన్న గోపాలపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్య బోధనతో పాటు విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ర్యాలీ గ్రామంలోని ఎస్.సి. కాలనీలో జ్వరం బారిన పడిన 10 మంది నివాసం ప్రాంతాలను హౌసింగ్ పి.డి. బన్సీలాల్ తో కలిసి పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ వాసుల సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తాం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి ఆగస్ట్ 21** పల్లె వెలుగు దినపత్రిక. దమ్మాయిగూడ : దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి తెలిపారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని అహ్మద్ గూడ డబుల్ బెడ్ రూమ్ కాలనీలోని సమస్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 41 బ్లాకులలో ఉన్న సమస్యలలో కొన్నింటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని తప్పకుండా మీ సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని కలెక్టరు తెలిపారు. ఎలక్ట్రిసిటీ ప్లక్చువేషన్, ట్రాన్స్ ఫార్మర్లకు కంచెతో భద్రత, కొన్ని ట్రాన్సఫార్మర్లను వేరే చోటికి మార్చడం వంటి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. సెల్ ఫోన్ సిగ్నల్స్ కొరకు సెల్ టవర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తామని సూచించారు. వర్షం నీరు పోవడానికి పైప్ లైన్ల మరమ్మత్తులు, ఇళ్లలో గోడలు బీటలు వారి నీరు కారడం వంటి సమస్యలను పరిష్కరిస్తామని, అదే విధంగా లిఫ్ట్ మరమ్మత్తులు చేయించడమే కాకుండా సెల్లార్ లోని నీటి వల్ల ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు ఆడుకోవడానికి పార్కు, ఆట వస్తువులు సమకూర్చడమే కాకుండా పార్కు ప్రక్కనే ఉన్న సంపుకు ప్రహరీ ఏర్పాటు చేస్తామన్నారు. 9వ అంతస్తు పైన నీరు కారకుండా పైన మొత్తం చిప్పింగ్ వర్క్ చేయిస్తామని, స్కూలు, బస్తీ దవఖాన, అంగన్ వాడీ సెంటర్ ఏర్పాటు చేయడానికి పరిశీలిస్తామన్నారు. స్ట్రీట్ లైట్లు, బస్సు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మున్సిపాలిటి సిబ్బంది ప్రతిరోజు చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతే కాకుండా మీ పరిసరాలను మీరు శుభ్రంగా ఉంచుకుంటే పాములు, తేళ్లురావని స్థానికులకు సూచించారు. ప్రతి ఇంటిలోనికి నీరు వస్తుందని, డ్రైనేజీ వాటర్ పైకి వస్తున్నాయని స్థానికులు తెలుపగా, కలెక్టర్ స్పందిస్తూ ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ధార్మికత, ఆధ్యాత్మిక పెంపొందేలా మీరు కోరిన చోట మందిరం, మసీదు, చర్చి నిర్మించి ఇస్తామని కలెక్టరు సూచించారు. అంతే కాకుండా మీరురెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఎన్నికలు నిర్వహించి మీలో కొంత మందిని ఎన్నుకొని వారిద్వారా ప్రస్తుత సమస్యలు కాకుండా భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇవే కాకుండా స్థానికులు కోరిన స్మశాన వాటిక, సెల్ టవర్, ఉపాధి వంటి సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టరు వివరించారు. కలెక్టర్ అన్ని బ్లాకులు కలియ తిరిగి సమస్యలను పరిశీలించి స్పందించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, కీసర ఎమ్మార్వో అశోక్ కుమార్, దమ్మాయిగూడ మున్సిపల్ కమీషనర్ వెంకట్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 21, పల్లె వెలుగు** ప్రభుత్వం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## బాలసదనం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 21, పల్లె వెలుగు** జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో చేపట్టిన బాలసదనం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనం భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనం భవనం నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు నిర్మాణ పనులపై ప్రత్యేక పర్యవేక్షణ జరిపి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా గుత్తేదారు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్వెటర్ అందజేసిన. రేగుల రమేష్ ముదిరాజ్.

**ఆగస్ట్ 21 పల్లె వెలుగు దినపత్రిక** సేవ మాధవ అని భావించి, కీసర మండల కేంద్రం కీసర ప్రభుత్వ ఆసుపత్రిలో %ఆ% వనజ మేడం చేతులకు ఇన్వెటర్ అందించిన ( స్పాన్సర్ )చేసిన ,. రేగుల రమేష్ ముదిరాజ్. కీసర ముదిరాజ్ సంఘ%ఆ% జనరల్ సెక్రటరీ %ఆ% కీసర మాజీ వార్డు మెంబెర్,. రగుల రమేష్ ముదిరాజ్ గారు,. ( కీసరగుట్ట ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డు మెంబెర్ ) కార్యక్రమంలో పాల్గొన్న సూర్య రిపోర్టర్ గణేష్,. %ఆ% న్యూస్ రిపోర్టర్ కిశోర్ ముదిరాజ్ బీ ర్ స్ పార్టీ సీనియర్ నాయకులు పండుగ రాజలింగం ముదిరాజ్...కీసర అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు. ఎర్ర సాయిలు



# కస్తూర్బా పాఠశాలలో వైద్య శిబిరాన్ని పర్యవేక్షించిన డాక్టర్ శ్రీదేవి

## డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరలు నిర్వహించారు

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 21** మొగుళ్ళపల్లి మండలము లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇస్సిపేట ,పోతుగల్లు ,పర్ల పెల్లి గ్రామాలలో అదేవిధంగా కొరికి శాల కస్తూర్బా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారిని డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇస్సి పేట లో డాక్టర్ నాగరాణి , పోతుగల్లో డాక్టర్ సరళ, పర్లపల్లిలో డాక్టర్ స్వప్న , వైద్య శిబిరాన్ని నిర్వహించారు .అదేవిధంగా కస్తూర్బా పాఠశాలలో డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో 8 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి నలుగురు జ్వర పీడితులను గుర్తించి వారికి వైద్య పరీక్షలు చేసినారు మిగితా నలుగురికి మలేరియా డెంగు పరీక్షలు నిర్వహించి నెగిటివ్ గా వచ్చిందని డాక్టర్ తెలియజేశారు . మండలంలో చాలామందికి వైరల్ జ్వరాలు వస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు తీసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ మేడంకు తెలియజేసినారు. వంటశాలను తనిఖీ చేసి, వారికి కూడా తగు సూచనలు ఇచ్చినారు .అదేవిధంగా వివిధ క్యాంపులో కస్తూర్బా పాఠశాలలో 8 మందికి వైద్య పరీక్షలు చేసి నలుగురికి రక్త నమూనాలు తీసుకున్నారు.



పోతుగల్లులో 45 మందికి వైద్య పరీక్షలు చేసి ఒక జ్వర పీడితుని గుర్తించి రక్తనమును తీసినారు, పర్లపల్లి గ్రామంలోవైద్య పరీక్షలు చేసి ఒక జ్వర పీడితులను గుర్తించి రక్త నమోనాలు తీశారు . ఎస్సీపేట లో 55 మందికి వైద్య పరీక్షలు చేసి జ్వర పీడితుల్ని గుర్తించి రక్త నమోనాలు తీసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ నాగరాణి మాట్లాడుతూ వర్షాలు అధికంగా పడడం వల్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ,వేడి వేడి ఆహార పదార్థాలు తినాలని ,కాచి చల్లార్చిన తాగాలని దోమలు కుట్టకుండా చూసుకోవాలని ఎవరికైనా జ్వరాలు వచ్చినట్లయితే మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని ,డాక్టర్ గారు ప్రజలకు సూచనలు ఇచ్చారు . ఈయొక్క వైద్య శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శ్రీదేవి గారు కస్తూర్బా పాఠశాలలో వైద్య శిబిరాన్ని పర్యవేక్షించినారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ. కె రాజేంద్రప్రసాద్ ,హెల్త్ సూపర్వైజర్ సునీత ,హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత , భారతి, రజిత, షబిద ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలపై 23న సమావేశం డీఎస్పీ భావన



**ప్రొద్దుటూరు ఆగస్టు 21 పల్లె వెలుగు** గణేష్ ఉత్సవాలు పురస్కరించుకొని ఈ నెల 23న శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉత్సవ నిర్వహకులు కమిటీ సభ్యులకు సమావేశం ఏర్పాటు చేసినట్లు డి.ఎస్.పి భావన గురువారం తెలియజేశారు ప్రకటన ద్వారా గణేశుని మండపాల ఏర్పాటు కోసం పోలీస్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని డి.ఎస్.పి సూచించారు వెబ్ సైట్ లో ఉచితంగా అనుమతులు పొందవచ్చు అన్నారు

# అమరశిల్పి జక్కన చెక్కిన శిల్పాలు.

## -జక్కన ఎందుకు అమరశిల్పి అయ్యాడో వందల కొద్దీ శిల్పాలు.



**మంత్రాలయం ఆగష్టు21 పల్లె వెలుగు (ప్రతినిధి)** అమర శిల్పి జక్కన్న వందలకొద్దీ శిల్పాలు అవి కూడా ఇంకెవరికీ అనుక రించడానికి కూడా వీలు లేనంత అదుతేంగా చెక్కిన ఆ మహానుభావుని మేథస్సు, సాధన, కళా నైపుణ్యం. ఒక లెటర్ రాయడంలో వంద సార్లు కొట్టే ఈకాలంలో జీవించే నాకు ఎలా అర్థం అవుతుంది..? అర్థం చేసుకునే ప్రయత్నంలో నన్ను నేను వెతుక్కున్నాను. ఈశిల్పాల సౌందర్యంలో నన్ను నేను పోగొట్టుకున్నాను. నాకు తెలిసినంత వరకు ఒక శిల్పం అంటే. ఒక దేవతా మూర్తి అవయవాలన్నీ సక్రమంగా రూపొందించి చుట్టూ ఒక ఆర్చిలాంటిది పెట్టేస్తే సరి. ఇక శిల్పం పూర్తయినట్టే. కాని ఇదేమిటి స్వామీ ఒక్క అంగుళం కూడా వదలకుండా లతలు, అల్లికలతో, విచిత్రమైన డిజైన్లతో నింపేశారు. ఆ స్త్రీమూర్తుల మెడలో అలంకరించిన హారాలు, చెవి రింగుల్లోని పూసలతో సహా, చేతి వేళ్ళకు వుండే గోళ్ళను, ఆఖరికి జుట్టు కొప్పులోని వెంట్రుకలను కూడా శిల్పంలో స్పష్టంగా చూపించడం అంటే మనుషులకు ఎవరికైనా సాధ్యమయ్యే పనేనా ఇది..? దేవలోకంలో నివసించే ఏ యక్షుడో, గంధర్వుడో శాపవశాన ఇలా కొన్నాళ్ళు భూమిపైకి వచ్చి ఇలాంటి వాడు ఒకడు ఈ భూమిపై, ఈ మనుషుల్లో కలిసి తిరిగాడని మనం నమ్మడానికి గుర్తుగా ఈ శిల్పాలు చెక్కి వెళ్లిపోయాడని నేను మనసూర్తిగా నమ్ముతున్నాను. మోనాలిసాను ఒక్కదాన్ని అడ్డం పెట్టుకుని వాళ్ళు డావిన్సి గురించి ప్రపంచమంతా డబ్బా కొడుతున్నారు, సినిమాలు తీస్తున్నారు, పరిశోధనలు చేస్తున్నారు. పిచ్చి గీతల పికాసోను నెత్తిన పెట్టుకుని ఊరేగుతున్నారు. మరి మనలో కలిసి తిరిగిన ఒకడు... మన ఊరి చావిట్లో పడుకుని, మన ఇంట్లో చద్దన్నం తిని, మన నేలపై అతి సామాన్యంగా తిరిగిన ఒకడు ఇంతటి అసామాన్యుడని ఈ రాళ్ళకు కూడా అర్థమై అతనికి దాసోహం అన్న తరువాత కూడా మన మట్టి బుర్రలకు ఎందుకు తెలియడంలేదు..?




# మంచిర్యాల జిల్లా కేంద్రం నట్ట నడుమ డ్రైనేజీ సమస్య.

## పట్టించుకోని పాలకవర్గం.

## ఆందోళనలో మంచిర్యాల పట్టిన ప్రజలు



**మంచిర్యాల బ్యూరో ఆగస్టు 21 పల్లె వెలుగు** మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ఏరియాలో వైభవం షాపింగ్ మాల్ ముందు ఉన్న డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారి రోడ్డుపై భయంకర స్థితిని స ృష్టిస్తోంది.డ్రైనేజీపై వేసిన ఇనుప రాడ్ల జాలి పైకి లేచి రోడ్డుమీద (తేలిపోవడంతో) ప్రమాదకర పరిస్థితి ఏర్పడింది.దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఎప్పుడైనా ప్రమాదానికి గురయ్యే పరిస్థితి నెలకొంది. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు, పట్టణవాసులు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. అక్కడ ఏ ప్రమాదం ఎప్పుడు జరుగుతుందో అని బిక్కుబిక్కున ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇట్టి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపింది.. సంచలన తీర్పు



**భూపాలపల్లి ఆగస్టు 21 పల్లె వెలుగు ప్రతినిధి:** భర్తను చంపిన భార్యకు, ఆమె ప్రియుడికి కోర్టు యావ జీవ కారాగార శిక్ష విధించింది. ఎస్ఐ మహేందర్ కుమార్ తెలిపిన వివరాలు.. భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన స్వప్న, ఆమె ప్రియుడు కళ్యాణ్ కలిసి తమ అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్త మారపాక దేవేందర్ను 2020 ఆగస్టు 21న మద్యంలో విషం ఇచ్చి చంపింది. నేడు నిందితులకు డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి సీహెచ్ రమేశ్ బాబు శిక్ష విధించారు.

# కీ పర్ఫామెన్స్ ఇండికేటర్స్ డేటా అప్లోడ్ ని 25వ తేదీలోపు పూర్తి చేస్తాం

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరంచీఫ్ బ్యూరో: ఆగస్టు 21, పల్లె వెలుగు** సెప్టెంబరు 1వ తేదీన అన్ని జిల్లాల్లో జిల్లా వాటర్ బులిటెన్లను విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు,స్వరా?ంధ్ర ప్రదేశ్ మానిటరింగ్ డాష్ బోర్డ్, స్వామిత్వ, స్వఛారే్ధ్ర, స్వరా?ంధ్ర తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. భీమవరం కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందఠరేగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటి వరకు ఈసీజన్లో మెరుగైన రీతిలో వర్షాలు పడ్డాయని రానున్న రెండు మాసాల్లో కూడా సాధారణం కంటే అధిక వర్షాలు పడతాయని అంచనా ఉందని అన్నారు.అన్ని జిల్లాల్లోను భూగరే జలాలను పెంపొందించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.సెప్టెంబరు 1న జిల్లా వాటర్ బులిటెన్లను విడుదల చేయాలని కలక్టర్లను ఆదేశించారు. గత వారం వాటర్ బులిటెన్లకు సంబంధించి జాతీయ వాటర్ మిషన్ విడుదల చేసిన టాప్ 10 రాష్ట్రాల్లో ఎపి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఈనెల 23వతేది శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వఛారే్ధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ చెప్పారు. రాష్ట్రంలో స్వఛారే్ధ్ర,స్వరా?ంధ్ర కార్యక్రమంలో మెరుగైన సేవలు అందిస్తున్న వారికి తగిన గుర్తింపును ఇచ్చే లక్ష్యంతో వచ్చే అక్టోబరు 2వతేదీ గాంధీ జయంతినాడు స్వఛారే్ధ్ర,స్వరా?ంధ్ర కార్యక్రమంలో ఉత్తమంగా నిలిచిన సంస్థలు, ఎన్జిఓలకు స్వఛారే్ధ్ర అవార్డులను ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో 50,జిల్లా స్థాయిలో 55 అవార్డులను వివిధ కేటగిరీల్లో ఎంపికచేసి ఈఅవార్డులు అందించడం జరుగుతుందన్నారు.స్వఛే మున్సిపాలిటీ, స్వఛే గ్రామం, స్వఛే పాఠశాల,స్వఛే అంగన్వాడీ కేంద్రం,స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి సహా ఉత్తమ ఎన్జిఓలు,గ్రీన్ అంబాసిడర్లు తదితర కేటగిరీల్లో ఉత్తమంగా సేవలందించిన వారిని ఎంపిక చేసి జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలో జిల్లా ఇన్చార్జి మంత్రి సమక్షంలో అవార్డులు ఇచ్చే కార్యక్రమం జరిగేలా కలక్టర్లు తగిన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో కీ పరామేన్స్ ఇండికేటర్స్ కి సంబంధించిన డేటా అప్లోడ్ ని 25వ తేదీలోపు పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించిన ఇండికేటర్స్ డేటా పారదర్శకంగా సేకరించి అప్లోడ్ చేస్తామని తెలిపారు. ఆయా శాఖల పరిధిలో సానుకూల ప్రజా ద ృక్పథంకు సంబంధించి మరింత పురోగతి తీసుకురావాలని సూచించారు. వీడియో కానారేన్స్ లో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, సిపిఓ కె.శ్రీనివాసరావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని డి.లక్ష్మి, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఆధార్ సాఫ్ట్వేర్ పై శిక్షణ కార్యక్రమం.

## ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

## త్వరలో జిల్లాలో కొత్త ఆధార్ కేంద్రాలు


## కొత్త సాఫ్ట్వేర్ తో ఆధార్ సేవలు మరింత సులభతరం.




**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (పల్లె వెలుగు న్యూస్)** గురువారం రోజున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ములుగు జిల్లాలో ఉన్న ఆధార్ కేంద్ర నిర్వాహకులతో %ఖ×ణాూ×% ఆదేశాల మేరకు కొత్తగా వచ్చిన యూనివర్సల్ క్లైంట్ ఆధార్ సాఫ్ట్వేర్ పైన ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ యొక్క కొత్త ఆధార్ సాఫ్ట్వేర్ తో ఆధార్ సంబంధిత మొబైల్ నెంబర్ లింక్, చిరునామా నమోదు, పేరులో సవరింపులు, పుట్టిన తేదీలో సవరింపులు, కొత్త ఆధార్ కార్డులు మొదలగు సేవలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. %ఖ×ణాూ×% హైదరాబాద్ నుండి వచ్చిన అసిస్టెంట్ మేనేజర్ పసుల రత్నాకర్, ప్రతి ఒక్క సర్వీస్ గురించి ఆధార్ సెంటర్ నిర్వాహకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా శిక్షణ ఇచ్చినారు. 18 సంవత్సరాల వయసు ఉండి ఆధార్ కార్డు లేని వారికి మరియు అనాధ పిల్లలకి మరియు ఎక్కువ వయసు పైబడిన వారికి సంబంధించిన ఆధార్ సమస్యల గురించి క్లుప్తంగా వివరించారు.అలాగే ఆధార్ సెంటర్ నిర్వాహకులు వారి వారి సందేహాలను అడిగి నివ ృత్తి చేసుకున్నారు.దరఖాస్తుదారుని నుండి అదనపు రుసుము వసూలు చేసిన, ఎటువంటి పొరపాటు చేసిన, తప్పుడు పత్రాలు అప్లోడ్ చేసిన, అప్లికేషన్ ఫారం తప్పుగా నింపిన దానికి సంబంధించి వివిధ రకాల పెనాల్టీ అమౌంట్ ప్రకారం 1000 రూపాయల నుంచి 50 వేల వరకు ఫైన్ విధించబడునని తెలిపారు అలాగే తప్పును బట్టి ఒక నెల నుండి సంవత్సరం వరకు ఆధార్ సెంటర్ ని డిసేబుల్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ఖ×ణాూ×% హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ రత్నాకర్, మీసేవ జిల్లా మేనేజర్ విజయ్ మరియు టీజీ ఆన్లైన్ మేనేజర్ రాకేష్ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలు నిర్వహించే నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు ఎస్సై బి, అశోక్

**మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 21** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళపల్లి మండలప్రజలకు తెలియజేయునది ఏమనగా రాబోవు గణేష్ నవరాత్రుల పండుగ సందఠరేగా ఏర్పాటు చేసే గణేష్ విగ్రహ ప్రతిష్టాపన, శోభ యాత్రలు, నిమజ్జనం వంటి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా లో రిజిస్ట్రేషన్ చేసుకోగలరు లేదా ఆర్గనైజర్స్ మొగుళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలు ఇవ్వగలరు



# లక్ష్మి పురం గ్రామాన్ని చుట్టుముట్టిన గోదావరి వరద.

**వెంకటాపురంనూగూరు, ఆగస్టు 21 (పల్లె వెలుగు** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం, పాత్ర పురం పంచాయతీ లక్ష్మీపురం గిరిజన గ్రామాన్ని గోదావరి వరద నీరు చుట్టు ముట్టింది. సుమారు 14 కుటుంబాలు, 70 మందికి పైగా జనాభా కలిగిన లక్ష్మీపురం గిరిజన గ్రామం ద్వీపం గా మారింది. పాలెం వాగు, పులిబొందల వాగు, ల గుండా గోదావరి వరద నీరు చొచ్చుకు వచ్చి, లక్ష్మీపురం గ్రామాన్ని చుట్టుముట్టింది. గోదావరి నీటిమట్టం క్రమ,క్రమంగా పెరుగుతూ ఉండటంతో, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూటికి నూరు శాతం గిరిజనులు నివసిస్తున్న లక్ష్మీపురం గ్రామస్తులు గుట్టలపైకి ఎక్కి, చుట్టూ తిరిగి పాత్ర పురం గ్రామానికి రావాల్సి వస్తున్నది. నాలుగైదు కిలోమీటర్లు కాలినడకన కొండలపై ఎక్కి పాత్ర పురం గ్రామానీకి వచ్చి నిత్యవసర వస్తువులు పట్టుకుని వెళ్తున్నారు. కొంతమందికి అనారోగ్యం, జ్వరాలు, బారిన పడి సతమతమవుతున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు, గోదావరి వరద కారణంగా లక్ష్మీపురం గ్రామం బాహ్య ప్రపంచంతో, కట్ అయిపోయింది. ములుగు జిల్లా కలెక్టర్, వెంటనే ఫ్లడ్ డ్యూటీ అధికారులను అప్రమత్తం చేస, వెంకటాపురం మండల కేంద్రంలోని, మండల పరిషత్ కార్యాలయంలో సిద్ధంగా ఉంచిన పడవలను లక్ష్మీపురం గ్రామానికి వినియోగించాలని, నిత్య అవసర వస్తువులను, వైద్య బ ృందాలను తీసుకువచ్చి తమను ఆదుకోవాలని గ్రామ గిరిజనులు చరవాణి ద్వారా, తాము పడుతున్న ఇబ్బందులను మీడియాకు తెలిపారు. తమ గ్రామానికి తక్షణమే పడవలను ఏర్పాటు చేసి ఆదుకోవాలని, వరద సహాయం చేయాలని, గ్రామ పెద్దలు భాడిస బాబు, సందా సుమన్, గ్రామ గిరిజనులు ముక్త కంఠంతో జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీరామచంద్రుల ప్రతిజ్ఞ

**మంత్రాలయం ఆగష్టు21 (పల్లె వెలుగు ప్రతినిధి)** నన్నుశరణాగతి వేడిన వారిని ఎప్పటికీ విడువను వారు ఎంతటి ప్రమాదకరమైన భయంకర పరిస్థితులలో ఉన్నా నన్ను నమ్మిన వారిని రక్షించడంలో ప్రాణత్యాగం అయినాచేస్తాను గానీ వారి చేయి ఎన్నటికీ వదలను. నన్ను నమ్మి వచ్చిన వారికి ఒక తల్లిఒడి ఎంతటి క్షేమకరం అయినదిగా భావిస్తారో అలా కాపాడతాను. భగవద్రామాను జులవారు శరీరం విడిచి పెట్టటానికి సిద్ధంగా వున్న తరుణంలో వారి శిష్యులు అందరూ వారిచుట్టూ చేరి చివరిమాట ఏదైనా చెప్పండి అని అడుగగా నేను శరీరం విడిచిపెట్టిన తర్వాత శరణాగతి తద్వారా తప్పించి ఇతరత్రా మార్గాలు ద్వారా కూడా మోక్షం వస్తుందని ఎవరైనా చెబితే మీరు వారి మాటలు నమ్మవద్దు అని చెప్పారు. శరణాగతిని మించినది లేదు శ్రీరాముల వారు చేసిన ప్రతిజ్ఞ తెలిసిన శ్రీమద్రామానుజుల వారు మన అందరిని రాముడికి చేరువ చెయ్యాలి అనే ఉద్దేశ్యంతో శరణాగతిని మాత్రమే నమ్ముకొండి అని మార్గము చూపారు.

## భార్య, భర్తల అనుబంధం -ఎన్నడూ విడదీయలేనిది

**ఆగష్టు21 పల్లె వెలుగు ప్రతినిధి)** తల్లిపోతే బంధం పోతుంది. తండ్రిపోతే బంధుత్వం పోతుంది. సోదరులు పోతే బలగం పోతుంది. కొడుకుపోతే కొరివి పోతుంది. కనీ భార్యపోతే సర్వం పోతుందంటరు. భార్య ఉన్నపుడే విలువ తెలుసుకొని ప్రేమగా చూసుకొండి. అన్ని బంధాలు మద్యలోనే ఆగిపోతాయి. కానీ జీవితాంతం నీతోపాటు వచ్చేది నీ భార్య మాత్రమే. నీతో ఎడడుగులు నడిచి నీకు చేదోడు వాదోడుగా నిలిచిన మహిళ సేవ అనూహ్యం.

## పెట్రోల్, డీజిల్ ధరల భారం ప్రజలపై పడనివ్వం: కేంద్రమంత్రి

దేశంలోని ప్రతి పౌరుడికి అందుబాటు ధరల్లో ఇంధనాన్ని అందించడానికి, ఇంధన భద్రతను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల్లో తీవ్ర ఒడిదొడుకులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గాయని ఆయన గురువారం పార్లమెంటుకు తెలిపారు. లోక్సభలో అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినప్పుడు ఆ భారం వినియోగదారులపై పడకుండా కేంద్రం పలు కీలక నిర?యాలు తీసుకుందని వివరించారు. ఇందులో భాగంగా 2021 నవంబర్, 2022 మే నెలల్లో రెండు విడతలుగా పెట్రోల్పై లీటరుకు రూ.13, డీజిల్పై రూ.16 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు గుర్తుచేశారు. దీనికి తోడు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వ్యాట్ను తగ్గించి ప్రజలకు మరింత ఊరటనిచ్చాయని తెలిపారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) కూడా 2024 మార్చిలో పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.2 చొప్పున తగ్గించాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు 2022 జూన్లో బ్యారెల్కు 116 డాలర్ల గరిష‘ స్థాయికి చేరినా, దేశంలో ధరలను నియంత్రించగలిగామని మంత్రి తెలిపారు. 2021 నవంబర్లో ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.110.04 ఉండగా, ఇప్పుడు అది రూ.94.77కు, డీజిల్ ధర రూ.98.42 నుంచి రూ.87.67కు తగ్గిందని అన్నారు. 2025 ఏప్రిల్లో ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 పెంచినప్పటికీ, ఆ భారాన్ని చమురు సంస్థలే భరించాయని, వినియోగదారులపై మోపలేదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన భద్రత కోసం ప్రభుత్వం దీరెకాలిక ప్రణాళికలతో ముందుకు వెళు తోందని హర్దీప్ పురి అన్నారు. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచడంతో పాటు ఇథనాల్ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం ద్వారా 2014-15 నుంచి ఈ ఏడాది జులై వరకు రైతులకు రూ.1,25,000 కోట్లకు పైగా చెల్లింపులు జరిగాయని, దీనివల్ల రూ.1,44,000 కోట్ల విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అయిందని వివరించారు. పెట్రోల్లో 10 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని నిర్దేశిత గడువు కంటే ఐదు నెలల ముందే (జూన్ 2022లో) సాధించామని, 2025 జులై నాటికి ఈ మిశ్రమం 19.93 శాతానికి చేరిందని ఆయన వెల్లడించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com